టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పాత్రుని రోడ్, విజయవాడ-1.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118
FOUNDER DESODHARAKA K. NAGESWARARAO
సంపుటం 51 సంచిక 243

"విశాఖ ఫ్లోర్ మిల్స్" వారి
ప్రజాదరణ పొందిన "నాగలి బ్రాండ్" మైదా, రవ్వ, ఉప్మా వస్తువులనే వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్స్
GRAMS: FLOUR PHONES OFFICE 749 MILLS 372

మంగళవారం 8-12-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

ఖమ్మంజిల్లాలో దుక్కఇనుముకర్మాగారం: పరిశ్రమల అభివృద్ధిసంస్థకు లైసెన్సు

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన: సాధ్యమైనంతత్వరలో స్థాపనకుహామీ

సాంకేతిక సహాయానికై సంప్రతింపులు

కళింగసంస్థ లైసెన్సు వదులుకున్నట్లు వివరణ

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి] హైదరాబాద్, డిసెంబరు 7:

ఖమ్మంజిల్లాలో దుక్కఇనుము కర్మాగారాన్ని నెలకొల్పేందుకు రాష్ట్రపారిశ్రామికాభివృద్ధి సంస్థకు లైసెన్సును ప్రభుత్వం మంజూరుచేసిందని, ఈ విషయంలో విదేశీ సాంకేతిక సహాయాన్ని పొందేందుకు ఈ సంస్థ సంప్రదింపులు జరుపుతున్నదని, వీలైనంతత్వరలో ఈ కర్మాగార నిర్మాణం జరిగేట్లు చూస్తామని నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఈ కర్మాగారానికి పెట్టుబడి సుమారు రు 10 కోట్లు ఉంటుంది.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ మల్లికార్జునరావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఖమ్మం జిల్లాలో దుక్క ఇనుము కర్మాగారాన్ని నెలకొల్పేందుకు మొదట కళింగ పరిశ్రమల వారికి లైసెన్సు యిచ్చామని, కాని వారు విదేశీ సాంకేతిక సహాయాన్ని పొందడంలో కలిగిన చిక్కులవల్ల ఈ లైసెన్సును వదులుకున్నారని, అప్పుడే లైసెన్సును రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థకు యిచ్చామని తెల్పారు. దీనిపై పలువురు సభ్యులు ప్రశ్నలు వేశారు.

శ్రీ మల్లికార్జునరావు : ప్రయివేటు పారిశ్రామికులకు కూడా లైసెన్సు యిస్తారా?

ముఖ్యమంత్రి : మొదట ప్రయివేటురంగంలోనే ఉండేది. ఎవరైనా ప్రయివేటుగా పెట్టదలచుకుంటే పెట్టవచ్చు.

ప్రశ్న : మొత్తం మూడు కట్టాలను కున్నారని, వాటిని ప్రయివేటువారికి లైసెన్సులు యిచ్చారని తెలిసింది. నిజమేనా?

ముఖ్యమంత్రి: ప్రయివేటువారికి యిచ్చాం. అయితే ఎన్నో యిస్తుడే చెప్పలేను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : పారిశ్రామిక సంస్థకు లైసెన్సు యివ్వడంలో ఉద్దేశం ఈ కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలో ఉంచాలనా? లేక, నెలకొల్పినతర్వాత ప్రయివేటు రంగానికి యివ్వాలనా? విదేశాల సహాయానికి వెడితే అర్థం ఏమిటి?

ముఖ్యమంత్రి: విదేశీ సాంకేతిక సహాయానికిమాత్రమే పారిశ్రామికసంస్థ అధ్యక్షుడు ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి: మనదేశం అనుభవాన్ని బట్టి తూర్పుజర్మనీ పారిశ్రామిక సహాయం లాభకరంగా ఉంది. అందువల్ల ఈ కర్మాగారానికి కూడా ఈ దేశాల సహాయం తీసుకోంటారా?

ముఖ్యమంత్రి: ఆ విధమైన వాగ్దానం ఏదీ యివ్వలేదు.

శ్రీ పోతరాజు: సంస్థకు లైసెన్సు ఎవ్వడు మంజూరుచేశారు? దీనిలో విదేశ ఆర్థిక సహాయంపొందే ప్రసక్తి ఏదైనాఉందా?

ముఖ్యమంత్రి: 1963 లో లైసెన్సు యిచ్చాం. నావద్దఉన్న రికార్డునుబట్టి తగిన విదేశీ సాంకేతిక సహాయానికే ప్రయత్నం జరుగుతోంది.

పోతరాజు: ఈ కర్మాగారం పెట్టుబడి ఎంత?

ముఖ్యమంత్రి: సుమారు పదికోట్ల రూపాయలు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ: కళింగవారు లైసెన్సు వదిలివేయడానికి కారణం?

ముఖ్యమంత్రి: వారికి 1962 జూలైలో లైసెన్సు యిచ్చారు. విదేశీ సాంకేతికసహాయం పొందడంలో చిక్కులువచ్చినందున లైసెన్సును వదులుకుంటున్నట్లు వారు 1963 జూలైలో తెల్పారు.

శ్రీ పిల్లలమర్రి: ఈ కర్మాగారానికి సంబంధించి బ్లూ ప్రింటులు, తయారు చేయరా?

ముఖ్యమంత్రి: అవన్నీ తర్వాత వస్తాయండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: లైసెన్సుయిచ్చి సంవత్సరం అయినా ఈ కర్మాగారం విషయంలో పారిశ్రామికసంస్థ తీవ్రంగా పని చేయడంలేదు. దీనిపై ఎందుకు వారి దృష్టిని కేంద్రీకరించడంలేదు? కాలయాపన చేయాలనే ప్రభుత్వ ఉద్దేశమా?

ముఖ్యమంత్రి: తీవ్రమైన చర్యలు తీసుకోవక పోవడంకాదు. విదేశీ సాంకేతిక సహాయం పొందడంపై సంప్రతింపులు జరగాలి. ఇదీ కొంచెం కష్టంతోకూడిన పని. కొన్నిముడి సరుకులను కొన్ని విదేశీ సంస్థలకు పంపాలి.

ప్రశ్న : ప్రభుత్వమే దీనిని తన రంగంలో పెట్టుకుంటుందా?

ముఖ్యమంత్రి: పారిశ్రామిక సంస్థఅంటేనే ప్రభుత్వానిది.

శ్రీ వరకా సత్యనారాయణ: రష్యా, తూర్పు ఐరోపాదేశాలు రూపాయి వ్యవస్థారకంలో యిస్తున్నారు. అందువల్ల అన్నిదేశాలతోను సంప్రతిస్తారా?

ముఖ్యమంత్రి: మాకు అభ్యంతరం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : సంప్రతింపుల సారాంశం సభకు వివేదిస్తారా?

ముఖ్యమంత్రి : అలాగేనండి.

శ్రీ పోతరాజు: ఈ కర్మాగారాన్ని ఇంత వ్యవధిలోగా నెలకొల్పాలన్న షరతును విధిస్తారా?

ముఖ్యమంత్రి ; అలా వ్యవధిని నిర్ణయించడం కష్టం. కాని త్వరగా చేయమని కోర్తాం.

వాటికన్ మ్యూజియంలో భారత్ బహుమతులు

బొంబాయి, డిశంబరు 7: బొంబాయిలో పోప్‌పాల్ స్వీకరించిన అనేక బహుమతులలో చాలా వాటిని ప్రదర్శనలో కెల్లా పెద్దది. అందమైనది అయిన వాటికన్ వస్తు ప్రదర్శనశాలలో ఉంచుతారు.

అయితే పోప్ కొన్ని కానుకలను తమ గదిలో ఉంచుకోవచ్చును.

పోప్ ఇక్కడఉన్న మూడురోజుల వ్యవధిలో ఆయనకు లెక్కలేనన్ని కానుకలు వచ్చివడ్డాయి. అందువల్ల ఆయన కొన్నింటిని తప్ప తమవెంట తీసుకుని వెళ్ళలేక పోయారు. మీగతా వాటిని తర్వాత నౌకలో పంపుతారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పోప్‌కు తమ రచనల తాలూకు పది సంపుటాలను బహూకరించారు. శ్రీ జోచిమ్‌అల్వా రామాయణ, మహాభారత గ్రంథులను సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మల్ కళావస్తువుగా పోప్‌పాల్ చిత్రాన్ని తయారు చేసి ఆయనకు బహూకరించింది. (నాఫెన్)

యెమెన్, సైప్రస్‌లో నాసర్ జోక్యం

ఇరాన్ రాజు విమర్శ

టెహరాన్, డిశంబరు 6 : యెమెన్, సైప్రస్ వ్యవహారాల్లో నాసర్ జోక్యాన్ని ఇరాన్ షా తీవ్రంగా విమర్శించారు. దీనితో ఈ ఇద్దరు నాయకుల మధ్య సంబంధాలు గడ్డు స్థితికి వచ్చాయి.

నాసర్ యెమెన్‌లో ముస్లిమ్‌ల వధకు రోజుకు 10,00,000 డాలర్లు ఖర్చుపెడుతున్నారని, సైప్రస్‌లోని టర్కిష్ ముస్లిమ్‌ల వధకు సైప్రస్ ప్రభుత్వానికి రహస్యంగా ఆయుధాలు పంపిస్తున్నారని షా ఆరోపించారు.

ఈజిప్టు ఏటా గూఢచారులకు, సైన్యం ఆయుధాల కొనుగోలు, రాకెట్ల పరిశోధన, జెట్ విమానాల నిర్మాణానికి ఎంతో ద్రవ్యాన్ని వెచ్చిస్తున్నదని, వినాశ కార్యకలాపాలకు ఈ పనులు సాగిస్తున్నదని షా పేర్కొన్నారు.

సమితిద్వారా ప్రపంచ సమస్యల పరిష్కారం

శాస్త్రి, లూథర్ కింగ్‌ల ఏకాభిప్రాయం: లండన్‌లో కింగ్ ప్రకటన

లండన్, డిశంబరు 7: నిన్న తాము భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో సమావేశమైనప్పుడు ప్రపంచ సమస్యలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకునే వేదిక ఐక్యరాజ్యసమితి అని తామిద్దరు అంగీకరించినట్టు అమెరికా నీగ్రోనాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ తెలియచేశారు.

వెయిట్‌పాట్‌కెథెడ్రల్‌లో 4,000మందికి బోధకావించిన అనంతరం ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు.

శ్రీ శాస్త్రి, తాము అమెరికాలో పిరిహెల్కులు, భారత్‌లో అస్పృశ్యతలనుగూర్చి చర్చించుకున్నామని, ఇంతవరకు సాధించిన అభివృద్ధినిగూర్చి పరస్పరం తెలియచేసుకున్నామని డాక్టర్ కింగ్ తెల్పారు.

భారత్ అణ్యస్త్ర పోటీలోకి దిగదని, ప్రపంచశాంతికి కృషిని కొనసాగిస్తుందని శ్రీ శాస్త్రి ఆయనకు హామీయిచ్చారు.

డాక్టర్ కింగ్ నోబుల్ బహుమతిని అందుకోవటానికి ఆస్లోవెళ్తూ త్రోవలో ఇక్కడ ఆగారు.

ఆయన ఒక ప్రకటనచేస్తూ గృహ వసతు సమస్యగూర్చి ప్రస్తావించారు. హెచ్చరికచేశారు దేశం సౌభాగ్యవంతమై విలసిల్లాలంటే రంగు వర్ణంతోనిమిత్తం లేకుండా అందరికీ విద్య, శిక్షణ, ఉద్యోగాలలో సమానావకాశాలు ఉండాలని తెల్పారు. రంగును ఆధారంచేసుకుని తయారుచేసిన వలస చట్టాలుమాత్రం దైవనీతికి, 20వ శతాబ్దపు పోకడలకు విరుద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

నైరోబి సమితిలో సభ్యత్వం లభించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

దక్షిణ ఆఫ్రికాలోని వర్ణవివక్షతా సమస్యను ఆహింసాపద్ధతిని పరిష్కరించుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఈనెల 4-వ తేదీన లండన్‌లో ఎర్ల్ మౌంట్‌బ్యాటన్‌ను భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కలుసుకున్నప్పటి చిత్రం. [యు. పి. ఐ.]

లండన్ చర్చలపై త్వరలోలోక్‌సభలో శాస్త్రి ప్రకటన: ఢిల్లీకి ప్రధాని రాక

బ్రిటిష్ ప్రధాని సతీసమేతంగా ఫిబ్రవరిలో వచ్చే అవకాశం

న్యూఢిల్లీ, డిశంబరు 7:

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ లండన్‌నుంచి నేటి పూర్వాహ్నం ఇక్కడికి తిరిగివచ్చారు.

ఉపరాష్ట్రపతి జకీర్‌హుస్సేన్, దేశీయ వ్యవహారాలమంత్రి గుల్జారీలాల్‌నందా, ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి, సమాచారమంత్రి ఇందిరాగాంధి ప్రభృతులు పలువురు పాలం విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు.

పత్రికలవారితో మాట్లాడుతూ ప్రధాని లండన్లో తమ సంభాషణలపై త్వరలోనే పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తామన్నారు.

బ్రిటిష్ ప్రధానీ, ఆయన భార్యా బహుశా ఫిబ్రవరిలో మన దేశం రావచ్చుననికూడా అన్నారు.

ఈ యాత్రవల్ల ఒకరి దృక్పథాన్ని మరొకరు తెలుసుకొనేందుకూ, ఉభయ దేశాలూ పన్నిహితం అయేటందుకు అవకాశం కలిగింది. మేము శ్రీ విల్సన్‌ను కోరలేదుగాని, మేము చర్చించిన కొన్ని అంశాలను ఆయన శ్రీ జాన్సన్‌తో తప్పక చర్చించవలసి వుంటుంది. అనేకవిషయాలు మేము దీర్ఘంగా చర్చించాము. మొత్తంమీద ఈ యాత్ర ఉపయోగకారీ, సహాయకారీ అయింది. అని ప్రధాని అన్నారు.

విబంధదేశాలకు 'అణ్యాయుధ ప్రయోగం నుంచి సమస్థితిహామీ' కావాలని బ్రిటిష్‌ప్రధానికి చేసిన సూచనగురించి ఎమైనా గెబుతారా అని అడుగగా, ఆ విషయమై ఏమీ చెప్పదలచలేదని ప్రధాని అన్నారు.

భారతదేశమన్నా, భారతీయులన్నా బ్రిటనులో చాలా సానుభూతి, [illegible] అని ప్రధాని అన్నారు. అనేక అంతర్జాతీయ సమస్యల సందర్భంలో మన వైఖరికి సంబంధించిన అనేక విషయాలపై స్థూలంగా ఏకాభిప్రాయం కనిపించిందన్నారు.

కాంగో ప్రస్తావన వచ్చినదిగాని, ఎక్కువగా చర్చించబడ లేదన్నారు.

శాసనసభ్యుని మృతి

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాద్, డిశంబర్ 7: ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నిన్న హిందూపురంలో మరణించారు. ఈయన నిన్న ఉదయం 8 గంటలకు మరణించినట్లు తమకు తంతి వచ్చినట్లు వేటిఉదయం శాసనసభలో సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి [illegible]

1980కి ప్రపంచ జనాభా 430 కోట్లు

వాషింగ్టన్, డిశంబరు 7: ప్రస్తుతం 330 కోట్లు ఉన్న ప్రపంచజనాభా, 1980 నాటికి యింకో వందకోట్లు పెరుగుతుందని అమెరికా జనాభా విషయాల పరిశీలనాకేంద్రం, తన వార్షిక నివేదికలో సూచించింది.

ప్రపంచజనాభా ఏటా 650 లక్షల చొప్పున పెరుగుతున్నట్లు యీకేంద్రం తెలిపింది. ఈపెరుగుదల గ్రేట్ బ్రిటన్ జనాభాకంటె గూడా అధికమన్నమాట.

భారత్‌పై భూటాన్ విద్రోహుల ఆరోపణలు

తాము రాజుకు విశ్వాసపాత్రులమని ప్రకటన

థింపూ, డిసెంబరు 7: భూటాన్ మాజీ సైనికాధికారులు బ్రిగేడియర్ తొంగ్లీ, లెఫ్టినెంట్ కర్నల్ పాంజి నిన్న విలేఖరులతో మాట్లాడుతూ తాము విద్రోహులము కామని, రాజుకు విశ్వాసపాత్రులయిన వారమేనని చెప్పారు.

ఈ ఇరువురు మరో ముగ్గురు అధికారులతో కలసి భూటాన్‌నుంచి పారిపోయి వచ్చారు. నేపాల్ ప్రభుత్వానుమతితో ఇక్కడ వుంటున్నారు. మేము కుట్ర జరుపనూ లేదు. చైనా అండమాకు లేనూలేదు. గత్యంతర నివారణకే పారిపోయి వచ్చాం. అధికారమే కావలసినట్లయితే రాజువున్నా లేకపోయినా ఆ పని మేము చేయగలిగే వారమే. భూటాన్ పరిపాలనను బలహీనపరచి తద్వారా సిక్కింవలె భూటాన్‌మకూడా భారతరక్షితరాజ్యంగాచేద్దామనిభారత్ చూస్తున్నది. సిక్కిం భూటాన్‌లేలేగాక ఇతర హిమాలయ రాజ్యాల విషయంలోకూడా భారత్ ఇదే విధానం అనుసరిస్తూ వచ్చింది. 11 తేదీన జరుగనున్న మా జాతీయ శాసనసభ సమావేశం కాశ్మీర్ శాసనసభ చరిత్రనే పునరావృతం గావిస్తుందని మా అనుమానం. అందుకే భూటాన్ వ్యవహారాలకు దూరంగా వుండమని భూటాన్‌ను హెచ్చరిస్తున్నాం."

"మేము రాజాకు విశ్వాసపాత్రులమగు జాతీయవాదులము. రాచరికంక్రిందనే భూటాన్ స్వాతంత్ర్యాన్ని సార్వభౌమత్వాన్ని రక్షించగోరుతున్నాము. ఇతర దేశాలతో సంబంధాలు పెట్టుకోదలచాం. విదేశీ పత్రికికి లొంగవద్దని రాజును కోరుతున్నాం. నిర్బంధంలో వుంచిన ఆమాయకులను విడుదల చేయాల్సిందిగా సూచిస్తున్నాం."

"మేము దేశద్రోహులమూకాము, విద్రోహులమూ కాము. రాజుపై కుట్రకు వధకం చేయలేదు. కలలోకూడా ఆమాట అనుకోలేదు. మేము సదా ఆయనకు సేవకులమే. రాజుకోసం దేశంకోసం మేము భూటాన్ వదలివచ్చాం. మూడవవారి దున్నపోతు వినుసరించి రాజు విదేశీయులనుంచే శాంతిదోర్జీ ప్రభృతుల అరెస్టుకు ఉత్తర్వులు జారీచేశారు. మా అరెస్టుతో పెద్ద గొడవయ్యేది. కాని రక్తపాతం నివారింపదలచాం. న్యాయం, శాసనం, విషయంలో విభేదాలకు తావివ్వదలచలేదు. ప్రస్తుత వ్యవహారానికి మూలం చాలా లోతయినదే. జిగ్మేదోర్జీ హత్యకాలం నుంచి కారణాలున్నాయి."

1961 నుంచి భూటాన్‌లో భారతదేశం పెద్దపాత్ర వహిస్తూ వచ్చిందని, అప్పటి నుంచి భూటాన్‌లో కొనసాగిన అన్ని రకాలైన విగుడు దగుళ్లు అన్నింటికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భారతదేశం కారణమౌతూ వచ్చిందని, జిగ్మీ దోర్జీ హత్యకు సంబంధించిన అన్ని విషయాలు తెలిసివుండికూడా భారతదేశం ఆయా తలిపక్షాన్ని బలపరచి, భూటాన్‌లో రాజకుటుంబం, దోర్జీ కుటుంబాలమధ్య రకరకాలు, అపోహలు పుట్టడానికి కారణంకూడా అయిందని వీరు ఆరోపించారు.

భారతదేశం "ఉద్దేశాలు" ఈ క్రింద పేర్కొన్నచర్యల మూలంగా రుజువవుతున్నట్లు కూడా వీరు వాదించారు.

"భూటాన్‌కు రాజాగారు పంపిన సందేశాలన్నీ ఢిల్లీద్వారానే పంపబడినాయి. అందువల్ల మమ్మల్ని ఆలస్యపుచేయడానికి వీలుగా భారతదేశం పశ్చిమబెంగాల్ సరిహద్దుల్లోవున్న అధికారులకు మమ్మల్ని ఆలస్యపుచేయవలసిందిగా హెచ్చరికలు చేసింది. మమ్మల్ని ఆలస్యపుచేయించడానికి, తిరిగి భూటాన్‌కు చేర్చించడానికి రాజాగారికి సహాయం చేయగలమని శ్రీమతి లక్ష్మీమీనన్ హామీ ఇచ్చారు. 1964 మే నెలలో భారతదేశం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను భంగపరచి థిన్‌బహదూర్ రోడా అనేక డ్రైవరునుకాలింపాంగ్‌నుంచి భూటాన్ దొంగచాటుగా చేర్చింది. అతను భారతపౌరుడు ఇప్పుడు అతను భూటాన్‌లో కారాగృహంలో వున్నాడు. దోర్జీహత్యానంతర్యంలో అతనికి శిక్షపడింది. 10 సంవత్సరాల కారావాసంశిక్ష విధించారు.

"భూటాన్‌లో పటిష్టమైన ప్రభుత్వం వుండరాదన్న భావంలో భారతప్రభుత్వం పడినట్లు తోస్తుంది. అట్లా అయితే భూటాన్ అంతరంగిక వ్యవహారాలలో తన ఆదుపు ఎక్కువ కాగలదని భారత్ ఉద్దేశిస్తున్నది. అప్పుడు భూటాన్ కూడా సిక్కింలాగా తన రక్షిత రాజ్యంక్రింద మార్చుకోవచ్చునని కూడా ఉద్దేశిస్తున్నట్లు తోస్తున్నది.

"భారతదేశం ఈ రకమైన విధానాన్ని ఒక్కి భూటాన్, సిక్కింల విషయంలోనే గాక, తకకు ఇరుగు పొరుగున వున్న హిమాలయ ప్రాంతపు రాజ్యాలపట్ల గూడా అనుసరించడానికి ప్రయత్నించింది."

ఇటు భారత్‌కు, అటుభూటాన్‌కుకూడా స్నేహపాత్రమైవున్న నేపాల్‌లో వీరు ఈ ప్రకటన, ఈ ఆరోపణలు చేయడం పరిశీలకులను ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. వీరి ఈ ఆరోపణలమగూర్చి నేపాల్ విదేశాంగశాఖ ఏమి అనుకుంటున్నదీ తెలియ రావడం లేదు.

బాన్ ఋణాలపై వడ్డీరేటు హెచ్చించే ప్రతిపాదన

చర్చలకు పశ్చిమజర్మనీ ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబరు 6: బాన్‌నుండి తీసుకున్న ఋణాలపై స్థానికద్రవ్యంలో 2½ శాతం వడ్డీని చెల్లించటానికి భారత్‌కు వీలిచ్చే కొత్త అభివృద్ధి ఋణాల సూత్రంపై సంప్రతింపులకు రావలసిందిగా పశ్చిమజర్మనీ భారత్‌ను ఆహ్వానించింది.

అయితే ఈ ప్రతిపాదనప్రకారం చాలా ఋణాలపై మొత్తం వడ్డీరేటు 5½ శాతం వరకు పెరుగుతుంది. ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

తొలి ప్రాథమిక చర్చల అనంతరం ఇప్పుడు జర్మన్లు కొన్ని ఋణాలపై వడ్డీరేటును 3 శాతానికి తగ్గించటానికి యిష్టం చూపుతున్నా, పెద్ద ఋణాలపై మొత్తం వడ్డీరేటు 5½ శాతం ఉండాలని పట్టుబడుతున్నారు.

భారత ఋణదాతల సంస్థలోని ఆనేకమంది ప్రముఖ సభ్యులు పశ్చిమజర్మనీ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వడ్డీరేట్లను తగ్గించటానికిబదులు హెచ్చించటానికి ఉద్దేశించిన ఎటువంటి చర్యనైనావారు స్థూలంగా వ్యతిరేకిస్తున్నారు.

రూపాయిల్లో చెల్లించేఋణం ప్రతిపాదనను గురించి పాశ్చాత్య రాజ్యాలలో ఒకదేశం బాన్‌లో పశ్చిమజర్మనీ ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణ తెల్పిందని దౌత్యవర్గాలద్వారా న్యూఢిల్లీకి అందుతున్నవార్తలు తెల్పుతున్నాయి.

ఇదేకాకుండా అమెరికా భారత్‌కు 8 శాతం లేక అంతకన్నా తక్కువవడ్డీకి ఋణాలివ్వాలని వాదిస్తున్నది. కాబట్టి వడ్డీరేట్లను పెంచే ఎటువంటిచర్యను అమెరికాప్రభుత్వం హర్షించదు.

ప్రస్తుత సూచనల వనుసరించి పట్టి ఋణాలపై భారత్–జర్మన్ సంప్రతింపులు సమంత అభివృద్ధిని సాధించలేదని తెలుస్తున్నది. ఇప్పటి అధికారులు వడ్డీరేటునుపెంచే ఈ ప్రతిపాదనను ఆమోదించటంలేదు.

బెల్జియంలోని భారతరాయబారి శ్రీ కె.బి. లాల్ బాన్‌లో పశ్చిమజర్మనీ అధికారులతో చర్చలు జరిపినప్పుడు ఈ సమస్య ప్రస్తావనకు రావచ్చునని తెలుస్తున్నది. (నాఫెన్)

ఇటలీ అధ్యక్షుడు సెగ్నీ రాజీనామా

అనారోగ్య కారణం

రోమ్, డిశంబర్ 7: మధుమేహవ్యాధి తగిలి దానితో కొంతకాలంగా బాధపడుతున్న ఇటలీ అధ్యక్షుడు ఆంటోనియో సెగ్నీ నిన్న తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

కొత్త అధ్యక్షుని ఎన్నుకొనడానికిగాను ఇటలీ పార్లమెంటు తాలూకు ఉభయసభలు డిశంబరు 16 న సమావేశం అవుతాయి.

ఆంధ్రలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనావశ్యకత

హైదరాబాద్, డిశంబరు 7: రష్యా ఉక్కుకర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవలసిన అవసరాన్నిగురించి శాసన సభలో రేపు ఒకగంటపాటు చర్చ జరుగుతుందని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

ఆరబ్ రాజ్యాల అభివృద్ధి సంస్థ

పెటుబడి హెచ్చింపు

కెయిరో, డిశంబరు 7: ఆరబ్ రాజ్యాల ఆర్థిక అభివృద్ధిసంస్థ తాలూకు ఆర్థిక మండలి సమావేశం నిన్నటితో ఇచ్చట ముగిసింది. అప్పటికి ఆరురోజులుగా ఈ ఆర్థిక మండలి సమావేశమై చర్చలు జరిపింది.

ఈ సంస్థను అదిలో 20 మిలియన్ తఈజిప్టు పౌండ్లు పెట్టుబడితో నెలకొల్పారు. ఇప్పుడు ఈపెట్టుబడిని 25మిలియన్ తఈజిప్టు పౌండులకు ఈ మండలి పెంచింది.

ఆరబ్ రాజ్యాల ఆర్థిక ఐకమత్యానికి సంబంధించిన ఒప్పందంపై ఇంకా కొన్ని ఆరబ్ రాజ్యాలు సంతకాలు చేయలేదు. కొన్ని ఆమోదించలేదు. అట్టి రాజ్యాలను ఈ సభవారు ఈ ఒప్పందంపై సంతకాలు చేయవలసిందిగా, ఆమోదించవలసిందని ఈ మండలి కోరింది.

ఈ ఒప్పందం విరుదు జరిగింది. దీనిని ఆరబ్ రిపబ్లిక్, కువైట్, సిరియా, ఇరాక్, జోర్డాన్, అల్జీరియాలు ఆమోదించాయి. గత గురువారంనుంచి ఇది అమలులోకివచ్చింది.

ఆరబ్‌దేశాలలో మానవ ఉత్పత్తి జరుగుతున్నదేశాలు వున్నాయి. ఆ దేశాలకు తఈపరస్థితాలూకు అర్థికమండలి ఒక విజ్ఞప్తి చేసింది. తమ దేశాలలో మానవ గమనము నిర్వహిస్తున్న కంపెనీలతో ఈ రాజ్యాలు, ఆ మానవ ఇబ్బాయిలకు పోకుండా, తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ మండలి విజ్ఞప్తి చేసింది.



తిరుమల-తిరుపతి దేవస్థానములు తిరుపతి కావలెను

తిరుమల-తిరుపతి దేవస్థానములో ఒక జ్యాయంరీ స్పెషల్ ఆఫీసర్ వుద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేలు: రు. 250-20-450-25-500. దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి. దేవస్థానములు, తిరుపతివారికి 14-12-1964 తేదీన లేక ఆ తేదీలోగా చేరవలయును. ఇదివరకే వుద్యోగములో వున్నవారు దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపవలయును. దరఖాస్తుదార్లు కోరబడినచో ఇంటర్వ్యూకు స్వంత ఖర్చుతో హాజరగుటకును, ఎన్నిక కాబడినచో అర్హతను అందిన వెంటనే ఉద్యోగములో చేరుటకును సంసిద్ధులై వుండవలెను. ఈ ఉద్యోగమునకు సెక్యూరిటీ అవసరము కాబట్టి అభ్యర్థి ఉద్యోగములో చేరుటకు ముందుగా రు. 5,000/-లు సెక్యూరిటీగా చెల్లింపవలసి యుండును.

వయస్సు: 25 సంవత్సరములకు లోపు. దరఖాస్తుదారులు హిందువులై వుండవలెను.

అర్హతలు: ఒక యూనివర్శిటీనుండి బి. ఏ. లేక బి. ఎస్. సి. డిగ్రీ పొందియుండవలెను. మరియు ప్రాబేషను కాలములోగా పదార్థనేట్ ఆఫీసర్స్ అకౌంటు టెస్టు పార్టు I మరియు II, న్ను హిందూ లెజిస్లేటివ్ అండ్ పారిటబుల్ ఎండోమెంట్స్ డిపార్టుమెంటు వారిక్షను (అడ్మినిస్ట్రేషన్) ఉత్తీర్ణులు కావలెను.

తిరుపతి 26-11-64 } (సం) బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్‌క్రిట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావా రోడ్, బొంబాయి-1.

స్టీమర్స్/మద్రాస్

'స్టేట్ ఆఫ్ మద్రాస్'

పై నౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్విటన్‌హాం మరియు పినాంగుల నుండి నాగపట్నము నకు 10-12-64 న 7 గంటలకు, మద్రాసునకు 11-12-64 న 7 గంటలకు చేరగలదు. నౌక రేవు దాకనే ప్రయాణీకులు దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వార్ఫ్‌క్వేలో దింపబడుదురు.

'S.S. మహమ్మది'

మద్రాస్‌నుండి 18-12-1964 తేదీనను నాగపట్నంనుండి 19-12-1964 తేదీనను ఇప్పుడు ప్రయాణమై పోవును.

ఏజెంట్లు:
కే.సి.పి. షేక్ మహమ్మద్ కాదర్ & కో
41, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

నందకశాల, నాగపట్నము.
ఫోన్: 72 తంతి: 'SHIPINDIA'

శక్తిప్రశ్న - ఉచితం

మీరు ఎట్టివిషయములతో బాధపడుచున్నను మాకు విపరంగా వ్రాయండి, 50 పైసల పోస్టల్ స్టాంపు బిళ్ళను, మీపూర్తి పేరు, నుమారువయస్సు, క్షేమంవ్రాసివంపండి. జ్యోతిష్యంద్వారా తగిన సలహాయును, శాంతిచేయు విధానమును ఉచితంగా పంపుతాము. ఈ ఫోటో గలవారికుమారుడు-ఎస్.ఎ. షరీఫ్, అస్ట్రాలజర్, కుమ్మరిబజార్, నర్సారావుపేట.గుం. జి॥

సర్వే ఆఫ్ ఇండియా

డైరెక్టర్, ట్రెయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టుబాక్సు నెం.124, 3-6-107, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 (ఎ.పి.) వారిచే, ఇండియా ప్రెసిడెంట్‌వారి తరఫున మూడు ఫోర్స్ 165" డబ్లు. బి. డీసెల్ ఛాసిస్, ఫ్యాక్టరీ టైప్, స్టీల్ కాబ్ మరియు వుడన్ పైర్ యాక్ లారీ బాడీ, క్యాన్‌వాస్ కేనోపీతో నిర్మించుటకై సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములు, వివరములుగల స్పెసిఫికేషనులకు పెట్టు ఒకటికి రు. 2/- (తిరుగు జమరాదు) వంతున లొకొముగా లేక ఎం.ఓ. ద్వారా చెల్లించి, పై ఆఫీసునుండి పొందవచ్చును. ఎర్నెస్టు సొమ్ము రు. 50/-లతో టెండర్లను 31-12-64 తేదీలోగా చేరునట్లు పంపవలెను. టెండర్లు 2-1-65 ఉదయం 10 గంటలకు తెరువబడును. ఏ టెండరునుగాని కారణము తెలుపకయే అంగీకరించుటకు లేక నిరాకరించుటకు డైరెక్టరు అధికారమును రిజర్వుచేసికొనియున్నారు.

DA-25(141)/64

ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లి॥

రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం. 326/1 ఎమ్మిగనూరు పోస్టు (కర్నూలు జిల్లా)

నోటీసు

ఇందుమూలమున కంపెనీ సభ్యులకు నోటీసు యివ్వడము ఏమనగా, 14 డిశంబరు, 1964 తేది సోమవారం ఉదయం 11 గంటలకు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో జరుగబోవు కంపెనీ ద్వితీయ వార్షిక సర్వసభ్య సమావేశములో ఈ క్రింది వ్యక్తులను ఆఫీసు డైరెక్టర్లుగా ఎన్నుకొనవలయునను ప్రతిపాదనను, కొందరు సభ్యులు కంపెనీ చట్టము 1956 లోని సెక్షను 257 మరియు 261 ప్రకారము అవసరమైన నోటీసుద్వారా అందజేయియున్నారు.

1. శ్రీ జి. దాశప్ప, ఎమ్మిగనూరు.
2. శ్రీ సుంకు సుబ్బలక్ష్మయ్య, తాడిపత్రి
3. శ్రీ జి. ఇందర్‌చంద్, ఆదోని.

ఫర్ ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లి॥
ఫర్ ప్రా. ఎం. జి. ఏజన్సీస్,
(సం) ఎం. రామన్న,
ఎమ్మిగనూరు 30-11-64 } మేనేజింగ్ పార్టనర్, మేనేజింగ్ ఏజెంట్సు,



ఈనెల 2-వ తేదీన బేగంపేట (హైదరాబాద్)లోని పబ్లిక్ స్కూలువద్ద పొలంలో ప్రయోగాత్మకప్రదర్శన సందర్భంగా "కృషిపవర్ టిల్లర్" అనే యంత్రము భూమిని దున్నుటాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి చూస్తున్నప్పటి చిత్రం.

కర్నల్ రాజు షష్టిపూర్తి ఉత్సవ సంఘం

హైదరాబాద్, డిసెం 6: కర్నల్ డి. ఎస్. రాజు షష్టిపూర్తి ఉత్సవాలు రాజమండ్రిలో వైభవంగా నిర్వహించడానికి సహకారమంత్రి శ్రీ రామస్వామి అధ్యక్షతన ఒకసంఘం ఏర్పాటయింది. కాకినాడ న్యాయవాదుల సంఘాధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ ఇందుకు తమ హర్షం వెల్లడిస్తూ ఒక గొప్ప వ్యక్తిని గౌరవించడానికి ఇంతకంటే మార్గం లేదన్నారు.

కర్నల్‌రాజు నేతాజీ నాయకత్వాన జాతీయ సైన్యంలో పనిచేశారు. ప్రముఖ వైద్యులు. ప్రస్తుతం ఉప రక్షణమంత్రిగా వున్నారు.

ఢిల్లీకి రాష్ట్రపతి పునరాగమనం

న్యూఢిల్లీ, డిశంబర్ 7: రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నాగపూరునుంచి ఢిల్లీకి తిరిగి వచ్చారు.

ప్రకటన

ఆత్మకూరు (అనంతపూరు జిల్లా)లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర పత్రిక వారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ ఎస్. రఘురాము గుప్త స్థానే, శ్రీ ఆర్. పద్మనాభయ్యను 4-12-64 నుంచి మా ఏజెంటుగా నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

10 వేల ఎకరాలలో కాఫీ తోటల పెంపకం

అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్‌కు రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి: శ్రీ బలరామిరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 7:

ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో 10 వేల ఎకరాలలో కాఫీ తోటలు పెంచటాన్ని చేబట్టవలసిందిగా భారత 'అగ్రికల్చరల్ రీ-ఫైనాన్స్ కార్పొరేషన్'ను రాష్ట్రప్రభుత్వం కోరిందని వ్యవసాయశాఖామాత్యులు శ్రీ ఏ. బలరామిరెడ్డి మొన్న శాసనసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రాజగోపాల్ నాయుడు, తదితరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఇంతవరకు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో 407 ఎకరాలలో కాఫీ తోటలను రాష్ట్రప్రభుత్వం పెట్టిందని, మొదటిసారిగా వచ్చిన 20 టన్నుల పంటనుగా కాఫీబోర్డువారి ద్వారా అమ్మకం చేయగా రు 20 వేలు వచ్చిందని. ఈ ఏడాది మరో 100 ఎకరాలలో కాఫీతోటలను పెట్టదలచడమైనదని, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలం ఆఖరుకు మొత్తం 1000 ఎకరాలలో కాఫీతోటలు పుంటాయని భావించబడినదని మంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి చెప్పారు.

విలాస యూత్రాభివృద్ధి కార్యక్రమంక్రింద హైదరాబాద్ నగరములో 'పిస్' హోటళ్లను నిర్మించదలచేవారికి రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ సహాయాన్ని అందజేసుందని, ఇలాంటి సహాయాన్ని పేరుగా ప్రభుత్వమే యిచ్చే విషయము ప్రస్తుతము ఆలోచనలో లేదని, విశాఖపట్నం, వాగార్జున సాగర్‌లను కూడా టూరిస్టు సెంటర్లుగా రాష్ట్రప్రభుత్వము అభివృద్ధి చేసిందని కార్మిక, సమాచారశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ ఎ. సర్వేశ్వరరావుకు సమాధానంగా చెప్పారు.

ప్రజల విజ్ఞప్తులను వినేందుకు ప్రతి రోజూ ఆఫీసువేళలో కొంత సమయాన్ని కేటాయించడము ముఖ్యమని జిల్లా కలెక్టర్లకందరికి 1962 జనవరి 25 వ తేదీన జారీచేసిన జి. ఓ. ద్వారా రాష్ట్రప్రభుత్వము తెలియజేసిందని రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి శ్రీ ఎ. సర్వేశ్వరరావుకు సమాధానంగా చెప్పారు.

నెల్లూరుజిల్లా స్వీనపురం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుందర రామిరెడ్డి, ఇరిగేషన్‌కు సంబంధించిన వివాదం విషయంలో హెడ్ క్వార్టర్స్ డిప్యూటి తహసిల్దారు శ్రీ ఎస్. లజారస్‌పై కలెక్టరుకు ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదును గురించి నెల్లూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు విచారించి, సదరు డిప్యూటి తహసిల్దారును హెచ్చరించారని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ కొండయ్యకు తెలియజేశారు. శ్రీ రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ, రెవిన్యూ బోర్డును రద్దుచేయాలన్న ప్రతిపాదన యిదివరలో పరిశీలించబడినదని, రెవిన్యూ బోర్డు వుండాలనే నిర్ణయించబడినదని రెవిన్యూమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో అగ్నిమాపకదళం క్రింద, 41 స్కైలర్ వంన్స్‌తో 60 సంచార యూనిట్లున్నవని, ఒక్క హైదరాబాద్ నగరములో మాత్రము ఆటోమేటిక్ సిగ్నల్స్ ప్రవేశపెట్టబడినవని హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ శ్రీరాజగోపాల్ నాయుడుకు సమాధానంగా చెప్పారు.

ఖైదీలకు వ్యవసాయకాలనీ

రాయలసీమకు చెందిన ఖైదీలకుగాను వ్యవసాయకాలనీ నొకదానిని ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, తాడిపత్రి రోడ్డులో అనంతపురంకు 4½ మైళ్లదూరంలో ఒకా కాలనీ ఏర్పాటుచేయబడుతుందని జైళ్ళ, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ వజ్రవేలు చెట్టికి సమాధానంగా చెప్పారు.

ప్రస్తుతానికి ఆ కాలనీ 150 మంది ఖైదీలకు తగినదిగా వుంటుందనికూడా తాము భావిస్తున్నామని మంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

1962 ప్రారంభమునుండి 1964 ఫిబ్రవరివరకు ప్రభుత్వ కోటాక్రింద 201 ఖైదీలను తీసుకోవడమైనదని, వాటిలో అందాక్షరీ, ఫిషట్, స్టాండర్డ్ కార్పెట్లుకూడావున్నాయని, ఆ యా కాలాల్లో కార్పెట్లరాలు విధరతాలుగా వుండినవని, శాంకార్పెట్‌కోసం ధాన్యాలు పెట్టుకొన్నవారి, డిపార్టుమెంటులో పెట్టబడిన జాబితాసుకూడా ప్రభుత్వానికి లోచిన ప్రకారం కేటాయింపు చేయడమైనదని కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ కొండయ్య, తదితరులకు సమాధానంగా చెప్పారు. మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, అంతర రాష్ట్రీయ మార్గాలలో, తాత్కాలిక పర్మిట్లపై తిరిగే శకటాల విషయంలో 'సింగిల్ పాయింట్ టాక్సు' సవరణలు చేయబడటము లేదని ఆయనచెప్పారు.

ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లకు ఆర్థిక సహాయం

ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లకు ఆర్థిక సహాయము చేయవలసిందిగాను, గ్యారంటీ పనులు కల్పించవలసిందిగాను రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేయడమైనదని, యిందుకుగాను కేంద్రము చట్టబద్ధమైన ఒక ఏర్పాటును చేసిందని రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ వజ్రేశ్వరరావు, శ్రీ సత్యనారాయణగార్లకు తెలియజేశారు. 1963-64 లోను, 1964-65 దాకాను ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఎలాంటి ఋణసహాయము చేయలేదని, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లకు యీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఆర్థిక సహాయముచేసే విషయము పరిశీలనలో వున్నదనికూడా ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తిబోర్డు పరిపాలనను వికేంద్రీకరించేసే ప్రతిపాదన వున్నదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ కొండయ్యకు చెప్పారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనను సభముందుంచుతూ, మార్చిరు పరిశంగా ఆయ్యే అదనపుఖర్చు సుమారు రు. 11.29 లక్షలని భావించబడినదని మంత్రి చెప్పారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మద్రాసు, డిశంబరు 7: కేంద్రప్రభుత్వ బహుమతి గ్రహీత, హిందూ థియోలాజికల్ హైస్కూల్‌లోయిన శ్రీ ఎస్. బాలకృష్ణ జ్యోతిషి. మహా విద్వాన్ శ్రీ వేణుగోపాల్ పిళ్ళేను గత సాయంత్రం తమిళభాషాభివర్ధినీ సంఘంవారు సన్మానించారు.

ఈ సందర్భంగా గోవిందప్ప వాయుకన్‌వీధిలోని 'సౌందర్యమహల్'లో జరిగిన సభకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు. శ్రీ బాలకృష్ణ జ్యోతిషి పట్టాలనుబహుకరించి, ఆయనను ముఖ్యమంత్రి పూలమాలా లంకృతిని చేశారు. మహావిద్వాన్ శ్రీ వేణుగోపాల్‌పిళ్ళేను కూడా పూలమాలాలంకృతిని చేశారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తమిళ సాహిత్యానికి శ్రీ పిళ్లైచేసిన సేవను, విద్యారంగంలో శ్రీ బాలకృష్ణజ్యోషి చూపుతున్న సామర్థ్యాన్ని ప్రశంసించారు. సన్మానితులు దీర్ఘాయుర్ఆరోగ్య సంపదలు కలుగవలెనని ఆకాంక్షించారు.

అంతకుముందు శ్రీ ఎం. ఎస్. వేంకటాచారియార్‌చే ప్రార్థనానంతరము శ్రీ అద్వైత శంకరన్ స్వాగతవచనాలు పలికారు. దాత శ్రీ రామకృష్ణ మొదలియార్‌కూడా సభనుద్దేశించి మాట్లాడారు.

స్వామి శ్రీ సామసుందర భారతీజీ, శ్రీ యుతులు సచ్చిదానందపిళ్ళై, మైలాపూరి శివముత్తు, వెంగల్వరాయన్, రాజీ మాణిక్యన్నార్‌గార్లు సన్మానితులనుగూర్చి ప్రసంగించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యవర్గం

హైదరాబాద్, డిసెంబర్ 6: సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్రశాఖ కార్యవర్గం 12, 13, తేదీలలో సమావేశమై అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షిస్తుంది. పురపాలక సంఘాలకు జరుగనున్న ఎన్నికలలో అనుసరించదగు విధానం గురించి ఆలోచిస్తుంది.

చైనా అణుబాంబు సమస్య

సమితిలో ఎత్తే విషయంపై ఇతర రాజ్యాలతో చర్చలు

న్యూఢిల్లీ, డిశంబర్ 7: చైనా అణుబాంబు పరీక్షనుగూర్చి సమితిలో ప్రస్తావనకొచ్చే విషయంపై భారతదేశం సమితిలోని ఇతర రాజ్యాలతో మంతనాలు సాగిస్తున్నట్లు విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోక్‌సభకు తెలుపుజేశారు.

ఈ వ్యవహారంలో సమితిముందు వుంచడానికి తగిన ప్రతిపాదన ఏమిటోగూడా భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

లోక్‌సభకు ప్రధాని హాజరు

న్యూఢిల్లీ, డిశంబర్ 7: ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి లండన్‌నుంచి తిరిగివచ్చి, నేడు లోక్‌సభకు హాజరైనారు. ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఆయన సభలో ప్రవేశించారు. అప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఢిల్లీలో ప్రపంచ బాస్కెట్ బాల్ టోర్నమెంట్

కొలంబో, డిశంబర్ 6: వచ్చే అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ వచ్చే సంవత్సరం అక్టోబర్‌లో న్యూఢిల్లీలో జరుగుతుంది.

అఫ్ఘనిస్తాన్, బర్మా, సింహళం, భారత్, ఇరాన్, ఇరాక్, మలేషియా, నేపాల్, పాకిస్తాన్‌లు యీ పోటీలో పాల్గొంటాయి.

క్రీడారంగం

కృష్ణరావుకు ఛాంపియన్‌షిప్

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థానికకళాశాలల ప్రథమ ఇన్విటేషన్ అథ్లెటిక్ టూర్నమెంట్స్

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

తిరుపతి, డిసెంబరు 7: నవంబర్, 28, 29 తేదీలలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ మైదానాలవద్ద నిర్వహించబడిన స్థానిక కళాశాలల ప్రథమ 'ఇన్విటేషన్ అథ్లెటిక్ టూర్నమెంట్స్'లో ఆంధ్ర వెటర్నరీ కళాశాల (తిరుపతి)కు చెందిన జి. వి. వి. ఆర్. కృష్ణరావు వ్యక్తిగత అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు.

సంస్థకు సంబంధించిన ఛాంపియన్‌నుగూడా వెటర్నరీ కళాశాల గెల్చుకున్నది.

ఫలితాలు: 100 మీటర్లు: I-జి.వి.వి. ఆర్. కృష్ణరావు (వెటర్నరీ), II ఎన్. జి. రజారీ (ఆర్ట్స్), III పి. సుధాకరరెడ్డి (ఆర్ట్స్).)

400 మీటర్లు: I పి. నారాయణరెడ్డి (అగ్రికల్చరల్), II డి. బాలకృష్ణనాయుడు (ఆర్ట్స్), III సి. చంచల (ఇంజనీరింగ్).

1500 మీటర్లు: I టి. సుబ్రహ్మణ్యం నాయుడు (ఆర్ట్స్), II ఎల్. కేశవులు నాయుడు (పాలిటెక్నిక్), III పి. రామచంద్రారెడ్డి (అగ్రికల్చర్).

బ్రాడ్‌జంప్: 1 జి. వి. వి. ఆర్. ఆర్. కృష్ణరావు 2 చలపరావు (ఇంజనీరింగ్) 3 వై. మల్లికార్జునయ్య, (వెటర్నరీ),

హైజంప్: 1 ఎం. అప్పాస్వామి రాజు (యూనివర్సిటీ కాలేజి) 2 కె. హరిశ్చంద్రయ్య (వెటర్నరీ), 8 జి. వి. వి. ఆర్. ఆర్. కృష్ణరావు.

'పుటింగ్ది షాట్' 1 కె. మోహన్ (యూనివర్సిటీకాలేజి) 2 షజారీ, 3 చలపతిరావు.

'డిస్కస్ త్రో' 1 వై. మల్లికార్జునయ్య, 2 ఎస్. అబ్దుల్ రహమాన్ (యూనివర్సిటీ కాలేజి) 3 కె. మోహన్.

4×190 మీటర్ల రిలే: 1. ఆర్ట్స్, 2. యూనివర్సిటీ కాలేజి 3 వెటరినరీ 100 మీటర్లు (అధ్యాపక సిబ్బంది 35 లోపు): ఓ. రామకృష్ణ (వెటరినరీ), 2. కెంచిమయ్య (అగ్రికల్చరల్), 3. భగవాన్ మంధాన (యూనివర్సిటీ).

మ్యూజికల్ చెయిర్స్ (అధ్యాపక సిబ్బంది 35 పైన 1. టి. ఇ. పీరాబాబన్ (యూనివర్సిటీ), 2. డా. శ్రీ రామమూర్తి (యూనివర్సిటీ) 3. డా. జె. భీమసేనాచార్ (యూనివర్సిటీ). 5. కె. రామకృష్ణన్ (ఆర్ట్స్)

ఇరాన్‌కు బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

కొలంబో, డిశంబర్ 6: క్వాడ్రాంగులర్ బాస్కెట్‌బాల్ టూర్నమెంటులో ప్రస్తుత ఛాంపియన్లు ఇరాన్ నేడు ఆతిథ్య లంకను 71-68 పాయింట్లతో భారత్‌ను ఓడించి ఛాంపియన్‌షిప్‌ను తిరిగి సాధించింది.

అంతకు నిన్నటి భారత్ నిరసనను ఆమోదిస్తూ, ఆస్ట్రేలియ సంఘం యిచ్చిన తీర్పును తరువాత కొట్టివేసిన కారణంగా, భారతదేశం, బహుమతి ప్రధాన ఉత్సవంలో పాల్గొనలేదు.

టూర్నమెంటులో పాల్గొన్న 4 జట్లు స్థానాలు: వీరు క్రమంలో 1 ఇరాన్-5 గెలుపులు 1 ఓటమి: 2 భారత్ 4 గెలుపులు 2 ఓటములు, 3 పాకిస్తాన్ - 3 గెలుపులు, 3 ఓటములు, 4 సింహళం - మొత్తం 6 లు ఆటల్లోను ఓడిపోయింది.

డ్యురాండ్ ఫుట్‌బాల్ ఫైనల్‌లో తూర్పుబెంగాల్

న్యూఢిల్లీ, డిశం 6: నేడు జరిగిన డ్యురాండ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో తూర్పుబెంగాల్, బెంగాల్ నాగపూర్ రైల్వేను 2-1 గోలులతో ఓడించి ఫైనల్‌లో ప్రవేశించింది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిశంబర్ 7: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	90/95
2. పసిరి జొన్నలు	65/63
3. పచ్చ జొన్నలు	53/61
4. పసుపు	148/168
5. కందులు	98/100
6. ఎర్రకందులు (పప్పు)	87/98
7. పెసలు	85/88
8. మినుములు	62/69.00
9. లంకలు	
10. శనగలు	120/125
11. ఉలవలు	56/60
12. బెల్లము	60/85
13. మిర్చి	160/195
14. చింతపండు	65/110
15. ఉల్లిగడ్డ	38/48.60
16. గోధుమలు	150/155
17. ఎర్రగోధుమలు	115/120
18. మక్క గోధుమలు	128.00
19. కుసుమలు	87/88.00
20. నువ్వులు	130/165
21. ఇలాతి పలుకు చిన్నది	94/103
22. ఇలాతి పప్పు పెద్దది	114/120
23. ఆముదాలు	79/82
24. పత్తి గింజలు	40/50
25. మంచినూని	23.50
26. పెద్ద కందిపప్పు	130.00
27. చిన్న కందిపప్పు	120/125
28. మినపపప్పు	88.00
29. పెసరపప్పు	
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	135.00
32. లంక పప్పు	
33. ధనియాలు	220/260
34. ఇలాతికాయ	77/80

వెండి మార్కెట్

హైదరాబాద్, డిశంబర్ 7: సమ్రాట్ రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 255-00
2. వెండి 10 గ్రాములు రు. 2-60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిశంబర్ 7:

వెండి 1 కిలోగ్రాం	రు. 263.00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 2,64

వేరుశెనగ నూనె

మద్రాస్ గిడ్డంగివద్ద చిల్లరగా

100 కిలోగ్రాములు: రిఫై	రు. 233-00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాం

బోల్డు సుపీరియర్	
కొడైఎలాటి	రు. 90.00

అనుదం

100 కిలో గ్రాం

తిరువత్తూరు	రు. 198.00

కొబ్బరినూనె

16.5 కిలోగ్రాం

స్టీల్ యుం. యమ్.	రు. 53.50
జాగ్	రు. 52.50
రాజా	రు. 52.50

వేరుశెనగ పిండి

(—)72 కిలోగ్రాముల బస్తా రు. 34.00

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంధ్రలో, వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, డిశంబర్ 9

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని 7-15 సంకీర్తనం 7-30 వాద్య సంగీతం 7-45 జపిడ్ లతీఫ్: సితార్ 8-15 లలిత సంగీతం: ఎం. వెంకటగోపాలం 8-30 కమలా రాఘవన్.

మ. 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వరె 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం 1-30 డి. అమేల్: వేణువు 2-00 కన్నడ శోతలకు 2-20 విలాయత్ ఖాన్: సితార్.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వరె 7-15 బి వరె 7-30 చిత్ర కదంబం 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 జపిడ్ లతీఫ్: సితార్ 9-45 నాటక (ఉర్దూ) 10-15 జపిడ్ లతీఫ్: సితార్ 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ 2-30 ఎ వరె 1-30 వేణువు 1-30 ఎ వరె 2-10 వేణువు,

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వరె 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వరె 8-30 వి.ఎస్. లక్ష్మీనారాయణన్ 8-55 ఎ వరె 9-30 ఎ వరె 9-45 కమలా రామన్ 10-30 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 (హైదరాబాద్‌నుండి రిలే) 7-15 చతురంగం 7-30 శృంగార శిష్టాచార్యులు: వీణ 8-15 (హైదరాబాద్‌నుండి రిలే)

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 గానసుధ.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థులకార్యక్రమం 7-30 సరసవినోదిని 7-45 హిందీ ప్రసంగం 8-00 (మద్రాస్ నుండి రిలే) 8-30 ఫిల్మ్ సంగీతం 8-45 వాద్య బృందం 9-45 లలిత సంగీతం ఎస్. ఎస్. రామారావు 10-00 శృంగారం శిష్టాచార్యులు: వీణ 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తుదిప్పాడల్‌గర్ 7-30 బి. ఎ. . బాలసుబ్రహ్మణ్యం 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 (తిరుచ్చినుండి రిలే) 1-30 గాన సుధ 1-50 గీతసుధ 2-10 ఉన్నత పాఠశాలకు 2-40 ప్రసార సమాప్తి.

(416.7 మీటర్లు)

సా. 5-30 ఎస్. కాంతిమతి: వీణ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 కొయిది అరంగం 7-45 (తిరుచ్చినుండి రిలే) 8-00 తిరియూర్ ఎమ్: బాల సరస్వతి 8-30 ఎస్. కుప్పస్వామి 9-00 తిరియూర్ ఎమ్. బాలసరస్వతి 9-15 తమిళ దేశపు జానపదగేయాలు 9-30 సిహోళ్యాన్యాసం (తమిళం) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 60.98 మీ)

ఉ. 6-45 ఎ వరె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వరె.

(211.3, 41.90 మీ)

మ. 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వరె 1-00 కదంబం 1-40 గీతసుధ 2-00 సుగుణగీతం 2-10 ఎ వరె.

(211.3, 60.98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-35 ఎస్. రాజారావు 7-15 చిత్రకూటం 7-30 వి. పాశ్చాత్య 7-45 [illegible] 8-00 పాంగూయా నాటకం 8-30 ఎ వరె 8-45 పాశ్చాత్య సంగీతం

భారతప్రజల సుగుణసంపత్తి

మార్గదర్శకమని పోప్ పాల్ ప్రశంస: ఢిల్లీకి ప్రతిష్ఠ: పోర్చుగల్‌కు శృంగభంగం

లాటికన్‌నగరం, డిసెంబరు 7: తమ భారత పర్యటన, ప్రపంచ ప్రజలను మరింత సన్నిహితం చేస్తూ, ఒక నూతన మానసిక దృక్పథానికి దారితీసిందని పోప్ పాల్, నిన్న సెంట్ పీటర్స్ స్క్వేర్ వద్ద జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ వ్యక్తం చేశారు.

పోప్ భారత పర్యటన, భారతదేశానికి రాజకీయ రంగంలో ఒక గొప్పవిజయాన్ని చేకూర్చి పోప్‌ను చక్రవర్తిని ఒక అద్భుతమైన ప్రభావానికి లోనుచేసిందని అమెరికన్ పత్రికలు పేర్కొన్నాయి.

పోప్‌కు భారతదేశంలో లభించిన అఖండ స్వాగత సత్కారాలను ప్రెంచి పత్రికలు, రేడియో, టెలివిజన్, పూర్తి వివరాలతో సమగ్రంగా ప్రసారం చేశాయి.

భారతదేశం యొక్క మత సహనాన్ని ప్రెంచి పత్రికలు సంపాదకీయాలద్వారా ప్రస్తుతించాయి. పోప్‌కు భారతదేశం యిచ్చిన ఉత్సాహభరితమైన స్వాగతాన్ని ప్రధాన శీర్షికలతో అభివర్ణించాయి.

బొంబాయి నుంచి, తిరిగివచ్చిన పిమ్మట లక్షలాది రోమన్లు గతరాత్రి, పోప్‌కు జయ జయ ధ్వానాలతో స్వాగతం చెప్పారు. వాటికన్ భవనంలోని తన పడకగది గవాక్షాల నుంచి వాడావు 15 వేల మంది ప్రజలకు, ఆశీస్సు లందిస్తూ భారతదేశంలో తన యాత్రలో, మేము కలుసుకున్న ప్రజల తరపున అక్కడి జనానికి ఆయన అభివాదం చేశారు.

"నా మత విశ్వాసము, సహనము, అమిత ఆశాభావము సచ్ఛీలతలతోగూడినవారి మహనీయ వినమ్రతలను మీకు మార్గదర్శకంకావాలని తెచ్చాను" అన్నారు.

అభివృద్ధిపథకంలో ఉన్న జాతులకు సహాయపడవలసిన అవసరాన్ని సమస్తజాతులకు. సంస్కృతులను కొత్త తరహా మిషనరీ కృషితో స్వీకరించవలసిన అవశ్యకతనుగురించి పోప్ పర్యటన పాశ్చాత్య ప్రజల్లోను తమ కాథలిక్కులలోను గొప్ప చైతన్యాన్ని కలిగించినట్లు పాశ్చాత్య దేశాలు భావిస్తున్నాయి.

ఈ ఆసియావిషయంలో చర్చి, వెనుకటి అడ్డుగోడలను బద్దలుకొట్టి అన్నివర్గాల ప్రజలతోను సామరస్యాన్ని పెంపొందించుకోవాలనే ఏ విన్నయాన్నిగురించి శపథం తీసుకోవాలి. యీ పర్యటన వ్యాఖ్యానించబడ్డది.

పోర్చుగల్‌కు శృంగభంగం

పోప్ భారతపర్యటన పోర్చుగల్‌కు, గోవాను గురించి భారత్‌కు వ్యతిరేకంగా ఆదేశం సాగిస్తున్న దుష్ప్రచారానికి శృంగభంగంగా అమెరికన్ పత్రికలు వ్యాఖ్యానించాయి.

పోప్‌కు భారతదేశంలో అన్ని మతాలవారు బ్రహ్మరథం పట్టారని ఆయనకు స్వాగతం చెప్పి అభిమానించినవారిలో క్రైస్తవులు బహుస్వల్పమనీగూడా అమెరికన్ పత్రికలు పేర్కొన్నాయి.

హిందూమతానికి, యితర మతాలవట్ల, నాయకులపట్ల సంప్రదాయ సిద్ధంగా ఉన్న సహనము, మర్యాదలే యిందుకు కారణమని యీ పత్రికలు వ్రాశాయి.

తొమ్మిదిరోజుల యూఖరిస్టిక్ మహాసభలు పరిసమాప్తి

బొంబాయి, డిశంబర్ 6: తొమ్మిది రోజులుగా యిక్కడ జరుగుతున్న 38వ యూఖారిస్టిక్ కాంగ్రెస్ మహాసభలు నేటితో పరిసమాప్తమైనాయి. ఈ సందర్భంలో 'ఓవల్' నుంచి 'గేట్‌వే ఆఫ్ ఇండియా' వరకు కొవ్వొత్తులతో ప్రశాంతమైన ఊరేగింపుజరిగింది. 'గేట్ వే ఆఫ్ ఇండియా'వద్ద కార్డినల్ లెగేట్ ఆగాగి యూనియన్ అంతిమ ఆశీఃప్రవచనం చెప్పారు.

ఈ అంతిమ ఉత్సవంలో భారతదేశం నుంచి యితరదేశాలనుంచి వచ్చిన దాదాపు లక్షమంది జనం పాల్గొన్నారు.

జమ్మూలో నాటక ప్రదర్శనోత్సవం

జమ్మూ, డిశంబరు 6: వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రీయ, సంస్కృతి, భాషల అకాడమీ వారి ఆధ్వర్యంలో జమ్మూలో నాటక ప్రదర్శనోత్సవం జరుపబడుతుంది.

ఈ ఉత్సవ సమయంలో ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు, డోగ్రీ, పంజాబీ భాషల్లో సుమారు డజను నాటకాలను ప్రదర్శిస్తారు.

ఉత్తమమైనవిగా ఎన్నుకోబడిన మొదటి రెండు నాటకాలకు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటికి అకాడమీ బహుమతులనిస్తుంది. (నాఫెన్)

కాశ్మీర్: ఆయూబ్ వ్యాఖ్యానం

సాదికాబాద్, డిసెంబర్ 6: భారతదేశం కాశ్మీర్‌ను వదులుకోలేని పక్షంలో, ఆకాశ్మీర్‌కు సంబంధించిన సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవడం ఇష్టంలేదనే అర్థం చేసుకోవలసివస్తుందని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ నేడు ఇచ్చట ఉద్ఘాటించారు. లండన్‌లో ప్రధాని శ్రీ శాస్త్రి యీ సమస్యను గూర్చి చెప్పినమాటలను ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.

ద. వియత్నాముకు విజయం తథ్యం

అమెరికా అధ్యక్షుని విశ్వాసం

వాషింగ్టన్, డిసెంబరు 6: వియత్నాములో తుట్టతుదకు దక్షిణ వియత్నాము సేనలు విజయం పొందటం తథ్యమని అమెరికా అధ్యక్షుడు లండన్ జాన్సన్ అన్నారు.

అమెరికా ఆదేశంలో అనకగల బాధ్యతలను నిర్వర్తించ జాలదని భావించే వారిని ఆయన అన్యాపదేశంగా విమర్శించారు. వియత్నామ్‌లోని అమెరికా ప్రత్యేక సేనకు చెందిన కాప్టెన్ రోజర్ డోన్లోన్‌కు కాంగ్రెస్ గౌరవ పతకాన్ని బహూకరిస్తూ ఆధ్యక్షుడు ఈమాట అన్నారు.

సైగాన్‌కు నైఋతిగా 140 మైళ్లలో ఒకచోట వియత్‌కాంగ్ బలగాలపై దక్షిణ వియత్నామ్ బలగాలు సన్నగొప్ప విజయాన్ని సాధించినట్లు, దక్షిణ వియత్నామ్ సైనిక వర్గాలారు వెల్లడించారు. అక్కడ 14 గంటలసేపు హోరాహోరీ పోరాటం జరిగింది. వియత్‌కాంగ్‌కు ఎంతనష్టం కలిగింది తెలియలేదు, కాని వియత్నామ్ సైనికులలో 27 గురు హతులైనట్లు, మరో 100 మంది క్షతగాత్రులైనట్లు అమెరికన్ సైనిక వర్గాలవారు అన్నారు. గాయపడిన అమెరికన్లు 7 గురు అని వీరన్నారు.

నగరంలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, డిసెంబర్ 6: శాసనసభ భవనం, పబ్లిక్ గార్డెన్స్, పరిసరాలలో ఆరు మైలు దూరంలోపున ఏ వైపూనూడా సభలు పూరేగింపులు రేపటినుంచి 22 తేదీ వరకు జరుగరాదని పోలీస్ కమిషనర్ ఉత్తర్వుచేశారు. అనుమతిపొందిన పూరేగింపులకు ఇదివర్తించదు.

విచ్ఛిన్నశక్తుల అణచివేత

చర్చలపై ఆలోచనకు ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 6: పరిహద్దుల ఆవలనుంచి రాగల ప్రమాదాలు, దేశంలో ధరల పెరుగుదలవల్ల ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా విచ్ఛిన్న వైఖరులను, సంఘ విద్రోహ శక్తులను అణచివేసేందుకు తీసుకోవలసిన చర్యలను, గురించి ఆలోచించటానికి దేశీయ వ్యవహారాలమంత్రి గుల్జారీలాల్ నందా ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం 13, 14 తేదీలలో జరుగనున్నది. శాంతి సంరక్షణకు, జాతీయ సమైక్యతాభివృద్ధికి సర్వసమ్మతమైన కార్యక్రమం ఒకటి ఇందులో రూపొందిస్తారని తెలిసింది. ముఖ్యమంత్రులంతా హాజరు కావటానికి అంగీకరించారట.

వచ్చే జనవరి 26 నుంచి కేంద్రప్రభుత్వ వ్యవహారాలకి హిందీని వినియోగించాము, ప్రభుత్వ విధానాలనూ, కార్యక్రమాలనూ మరింత పటిష్ఠంగా అమలు జరిపేందుకు వీలుగా పరిపాలనా యంత్రాంగానికి చురుకెక్కించడం మొదలైనవికూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి.

వోటర్ల కౌన్సిళ్లు

సర్వసేవాసంఘ అధ్యక్షుని సూచన

ఎర్నాకులం, డిశంబరు 6: కేరళ రాజకీయపక్షాలు సాంఘిక మార్పులను, కార్యాచరణను సాధించగల సాధనాలుగా పనికిరాకుండా పోతున్నందున శాసనసభ ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయానికిగాను నియోజకవర్గాలలో వోటర్ల కౌన్సిళ్లు ఏర్పాటుచేయాలని అఖిలభారత సర్వసేవాసంఘం అధ్యక్షులు శ్రీ జగన్‌మోహన్ చౌదరి సూచించారు. కులమతవర్గ పార్టీలు వాటి ప్రతినిధులు శాసనసభలు తమ బాధ్యతలను సమర్థతతో నిర్వర్తించలేక పోయినవన్నారు. సాంఘికమార్పులను శాంతియుతంగా సాధించగల ప్రజోద్యమ నిర్మాణంద్వారానే కమ్యూనిజాన్ని శక్తివంతంచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడగలనని వివరించారు.

మంచిపుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీదాంపత్యసుఖానికి అనేక కామసూత్రాలు ..... రూ 3-50
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు..... రూ 3-50
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు..... రూ 3-50
పోస్టు ఖర్చులుచితం. క్రింది చిరునామాకు వ్రాసి వి.పి. పద్వారా మీయింటికి పంపబడును
దేశీయ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ బ్యూషన్‌ద్వారా హోమియోపతి మెడిసిన్‌వర్క్స్‌మెంటు రిజిష్టర్డు కాలేజద్వారా డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక 19-12-64 పూర్ణిమవాడు పాలిపాయుం (క్షీరంతో) తినికుం కేజబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, పూపీరాకపోటం మొదలైన వివిధవ్యాధులు మరుగు. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot, U.P

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌నాపా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సంవత్సరం నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం అటుపైన కొన్ని రోజులలోనే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ పంపబడునవ్వబడును. వకలునుచూచి మోసపోకండి. Ashoka Treatment Centre, P. O. Katri Sarai (Gaza)

లండన్ నుంచిలాల్ బహదూర్ స్వదేశప్రయాణం

పనిపాటలపై బ్రిటిష్‌వారి శ్రద్ధాసక్తుల ప్రశంస

లండన్, డిసెంబరు 6: భారత ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఈ మధ్యాహ్నం స్వదేశానికి బయలుదేరారు.

వీడ్కోలు ఇచ్చేందుకు విమానాశ్రయానికి వచ్చిన వారితో ఆయన ఆప్యాయంగా కరచాలనం చేశారు. ఇక్కడవుండగా ఆయనకారు నడిపిన డ్రయివరుకు, ఆకారువెంట మోటారు సైకిళ్ళపై తిరిగిన రక్షక భటులకూకూడా ఆ భాగ్యం లభించింది.

మూడురోజుల నిర్విరామచర్యలవల్లకొంచెం డస్సినట్లు కనిపించిన శ్రీ లాల్‌బహదూర్, బయలుదేరేముందు పత్రికలు, రేడియో, టెలివిజన్ ప్రతినిధులతో మాట్లాడే మామూలు కర్మకాండకు ఉద్యానన చెప్పారు. అన్నటికప్పుడే ఏడు ఇంటర్‌వ్యూలు ఇచ్చాము, ఇంకేమీ చెప్పక్కర్లేదు అన్నారు.

లండన్‌నగరం చక్కగా, పరిశుభ్రంగా, తీర్చి దిద్దినట్లున్నదనీ, ప్రజలు పద్ధతి ప్రకారం పనులు చేసుకుపోతారనీ, పనిపాటల్లో వారి శ్రద్ధాసక్తులు చూస్తుంటే ముచ్చట వేసిందనీ శ్రీ లాల్‌బహదూర్ బయలుదేరే ముందుచేసిన ఒక ప్రకటనలో ప్రశంసించారు. బ్రిటన్ గొప్పదేశమనీ, దానికి గొప్ప భవిష్యత్తు ఉన్నదనటంలో సందేహం లేదనీకూడ అన్నారు.

నేటిఉదయం శ్రీ లాల్‌బహదూర్, నోబెల్ శాంతి బహుమతిపొందిన అమెరికన్ నీగ్రో నాయకుడు మార్టిన్ లూథర్‌కింగ్‌తో కలిసి ఉదయపు ఉపాహారం తీసుకొన్నారు. భారత హైకమీషనరు జీవరాజ్ మెహతా ఇంటి ఆవరణలో కూర్చుని ఉభయులూ ఒక అరగంటసేపు ముచ్చటించుకున్నారు.

శ్రీ కింగ్ శాంతి బహుమతి స్వీకరించేందుకు ఓస్లో వెడుతూ ఇక్కడికివచ్చారు.

బ్రిటన్‌వలసల మంత్రి ఆర్థర్ బాటన్‌లీ గూడా శ్రీ లాల్‌బహదూర్‌ని శ్రీ మెహతా ఇంట సందర్శించివెళ్ళారు. విమానాశ్రయంలో బ్రిటిష్ ప్రభుత్వం తరపున కామన్వెల్త్ సంబంధాలమంత్రి లార్డ్ టేలర్ శ్రీ లాల్‌బహదూర్‌కు వీడ్కోలుచెప్పారు.

యాత్రా ఫలితం

శ్రీ లాల్‌బహదూర్ లండన్ రావటం ఇదే మొదటిసారి. అయినా ఆయన ఈ యాత్ర 'దిగ్విజయం' అయిందని ఇక్కడి రాజకీయ వర్గాలవారు తలుస్తున్నారు. ఆయన ఇక్కడ వున్నది మూడురోజులు మాత్రమే అయినా, ఇకమీదట ఉభయదేశాలమధ్య సంబంధాలు, 1947 తర్వాత ఎన్నడూలేనంత, సన్నిహితం కాగలవని అభిప్రాయాన్ని తనకు ఆతిథ్యమిచ్చినవారికి కలిగించారు. శ్రీ లాల్ బహదూర్ నిరాడంబరత్వం, సాయిలా సాయిలా వైఖరి, నిదానం బ్రిటిష్ మంత్రులకు బాగా నచ్చినట్లు తెలుస్తున్నది. పత్రికలు, రేడియో, టెలివిజన్‌లద్వారా ఆయన 'సామాన్య మానవుని సముద్ధరణకై కంకణం కట్టుకొన్న సామాన్య మానవుడు' అనే అభిప్రాయాన్ని బ్రిటిష్ ప్రజలకు కలిగించారు.

రోమ్‌లో మజిలీ

రోమ్, డిసెంబర్ 6: భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి లండన్‌నుంచి సందేశం పెడుతూ నేడిక్కడి విమానాశ్రయంలో క్వొవెంసేపు ఆగారు. పత్రికావిలేఖరులు కలుసుకొనగా లండన్లో సంప్రతింపులు తమకు సంతృప్తి కలిగించినవని చెప్పారు.

మలినోవ్‌స్కీకి ఉద్వాసనా?

క్రెమ్లిన్‌లో మరికొన్ని మార్పులపై ఊహాగానం

మాస్కో, డిసెంబరు 6: సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం రేపు సమావేశం కాబోతున్నది. రెండు మాసాలలో ఇది మూడవ సమావేశం.

తర్వాత బుధవారంనాడు రష్యన్ పార్లమెంటు, సుప్రీం సోవియట్, సమావేశం కానున్నది. శ్రీ కృశ్చేవ్ వైదొలగిన అనంతరం పార్లమెంటు సమావేశం కావటం ఇదే మొదలు.

ఈ రెండు సమావేశాల సందర్భంగా క్రెమ్లిన్‌లో మరికొన్ని మార్పులు రావచ్చునని ఊహాగానం జరుగుతోంది. ముఖ్యంగా శ్రీ కృశ్చేవ్ హయాంలో మంత్రులుగా వున్నవారిని కొందరిని తీసివేస్తారనీ, మరికొందరిని కొత్త పదవులకు బదలీ చేస్తారనీ అనుకొంటున్నారు. ముఖ్యంగా శ్రీ కృశ్చేవ్‌కు అత్యమిత్రుడయిన రక్షణమంత్రి మలినోవ్‌స్కీకి ఉద్వాసన జరుగుతుందని అనుకొంటున్నారు. గత వారంలో జరిగిన అధికార ఉత్సవాలకు చాలా వాటికి ఆయన హాజరుకాకపోవటం గమనించబడింది.

ఢిల్లీలో పాకిస్తానీ దొంగల అరెస్టు

రు. 40 వేలు ఖరీదుచేసే వజ్రాలు పట్టివేత

న్యూఢిల్లీ, డిశంబరు 6: ఇద్దరు పాకిస్తానీ పౌరులను అరెస్టుచేసి, ఢిల్లీ పోలీసులు వారివద్ద 40 వేల రూపాయలు ఖరీదుచేసే వజ్రాలను పట్టుకున్నారు.

వీరుగాక మరి కొందరు పాకిస్తానీలనుగూర్చి ఢిల్లీ పోలీసులు నిర్బంధంలో వుంచారు. వీరిలో ఒక ఆడమనిషిగూడా వుంది.

ఈ పాకిస్తానీలు ఇద్దరు నేడే పాకిస్తాన్ నుంచి వచ్చారు. రెండువేల క్రింద ఢిల్లీలోని ఒకప్రాంతంలో దొంగిలించిన వగలు, ప్రజలలో కొంత సరకును పాకిస్తాన్‌కు తీసుకపోవడానికి వీరు వచ్చినట్లు భావించబడుతున్నది. వారు ఇందుకువచ్చిన సమాచారం పోలీసులకు తెలిసి ఆ ఇద్దరు అంతఃపూర్వం విడిదిచేసివున్న గుడిపెమీద దాడిచేశారు.

ఆ గుడిపై ఒక ఆడమనిషికి. అందులోనే ఈ విలువగల రాళ్ళు దొరికాయి.

ఈ దొంగతనంతో సంబంధం వున్నట్లు భావించబడుతున్న ఇంకో పాకిస్తానీ దొంగ తప్పించుకు పారిపోయాడు.

ఇప్పుడు ఈ వ్యవహారంపై పోలీసుదర్యాప్తు కొనసాగుతున్నది. ఢిల్లీలో ఇటీవల బంగారపు అంచుల చీరలుగాని నగలుగాని మొత్తం లక్ష రూపాయల విలువచేసే దొంగిలించబడినాయి. ఈ దొంగతనంతో వీరికి సంబంధముండివుండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

చైనా విద్యార్థులు: పొలాలకు తరలింపు

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 6: కమ్యూనిస్టు చైనా ఈ ఏడాది ప్రారంభంనుండి దాదాపు 60,000 మంది విద్యార్థులను పొలాల్లో పనిచేయటానికి పట్టణాలనుండి దూరంగా ఉన్న పల్లెప్రాంతాలకు పంపించింది.

ఈ 'కొత్తరకం రైతులను' 'కాయకష్టం' మానసికమైన పని తెలివితేటలే గలిగిన 'పాలం కార్మికులుగా తయారుచేయవలసి ఉన్నదని పెకింగ్ రేడియో ప్రకటించింది. (నాఫెన్)

తూర్పు జర్మనీలో కృశ్చేవిజం ధ్వంసం

మావో పుస్తకాలకు ఫోటోలకు ప్రాముఖ్యం

బెర్లిన్, డిసెంబరు 6: సోవియట్ మాజీ ప్రధాని కృశ్చేవ్ కొన్నిమంచిపనులే చేశాడని ఏదో పైకి కొద్దిగా పొగడుతూ లోపల మాత్రం "కృశ్చేవిజం" విధ్వంసన కార్యక్రమాన్ని తూర్పు జర్మన్ కమ్యూనిస్టులు సాగిస్తూనే వున్నారు.

కమ్యూనిజం అభివృద్ధి దశలో కృశ్చేవ్ పాత్రను మాచించే చిహ్నాలను తొలగించివేస్తున్నారు. కార్యాలయాలనుంచి ఆయన ఛాయాచిత్రాలు తీసివేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, నిరాయుధీకరణ గురించిన ఆయనవుస్తకాలు మాయమైనాయి. వ్యవసాయంలో చాలా తప్పులే చేసిందున కృశ్చేవ్ తొలగించబడ్డాడని తూర్పు జర్మన్‌పార్టీ ప్రధాన కార్యదర్శి వాల్టర్ ఉల్బ్రిట్ ఒక తాఖీదును పార్టీశాఖలకు పంపారు.

మావో పుస్తకాలు, ఫోటోలు మళ్ళీతూర్పు జర్మనీలో కనుపిస్తున్నాయి. చైనా పిడివాదం అనుసరిస్తోందని నిరసిస్తూ ప్రాయబడినపుస్తకాలు మాయమైనాయి. పారిశ్రామిక ముడిపదార్థాలు పన్నులు చేయడానికి చైనా మళ్ళీ సూచనలు చేసింది. 1961 లో ఇది నిలిపివేయబడింది.

కువైట్‌లో కొత్త ప్రభుత్వం

అమ్మాన్, డిసెంబర్ 6: నవంబరు 30న కువైట్ ప్రధాని షేక్ సాబాఅల్ సలీం అల్ సాబా తమ ప్రధాని పదవికి రాజీనామా ఇచ్చి, తిరిగి ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆ కొత్త మంత్రివర్గం నేడు ప్రమాణస్వీకారం చేసింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో కుటుంబనియంత్రణ 'క్లినిక్'

న్యూఢిల్లీ, డిశంబర్ 7: ఢిల్లీ విశ్వవిద్యాలయంలో కుటుంబనియంత్రణ క్లినిక్ ఏర్పాటుచేయబడింది. దేశ విశ్వవిద్యాలయంలో ఇటువంటి క్లినిక్ ఏర్పాటు కావటం ఇదే మొదటిసారి.

ఢిల్లీ విశ్వవిద్యాలయ మహిళా సంఘం ఏర్పాటు చేసింది.

క్లినిక్ గర్భనిరోధక సాధనాలను సరఫరాచేస్తుంది, సమాచార కేంద్రంగా పనిచేస్తుంది. ఇది పరిశోధన, ప్రయోగ కేంద్రంగా కూడా పని చేస్తుంది. దీని నిర్వహణలో ఈ విశ్వవిద్యాలయం తాలూకు వివిధ విభాగాలు పాల్గొంటాయి. డెమోగ్రాఫిక్ పరిశోధనా కేంద్రం, సామాజిక శాస్త్రం, జీవాణుశాస్త్రం, గణితశాస్త్ర విభాగాలు చేసే పరిశోధనను ఈ క్లినిక్ సమన్వయపరుస్తుంది.

ఢిల్లీవిశ్వవిద్యాలయం దీనికి రు 100000 ల గ్రాంటు యిచ్చింది. విశ్వవిద్యాలయ మహిళా సంఘం మరో రు 1,00,000 లను సేకరించింది. కేంద్ర ప్రభుత్వం రు 20,000 ల వార్షిక గ్రాంటు విస్తుంది. (నాఫెన్)

డన్‌లప్ రోడ్‌స్టర్, బేట్స్, రిక్షాసైకిల్ టైర్లు,

ట్యూబులను ఉపయోగించువారికి. డన్‌లప్ కంపెనీవారు, తాము సిఫారసు చేసిన యీ క్రింది రిటైల్ వరలను తెలియచేస్తున్నారు:

		రు. పై.
డన్‌లప్ రోడ్‌స్టర్ టైర్లు	28 x 1½	6.54
డన్‌లప్ బేట్స్ టైర్లు	28 x 1½	5.40
డన్‌లప్ రిక్షా టైర్లు	28 x 1½	7.83
డన్‌లప్ రోడ్‌స్టర్ ట్యూబులు	28 x 1½	2.84
డన్‌లప్ బేట్స్ ట్యూబులు	28 x 1½	2.58

(అమ్మకం పన్ను, ఇతర పన్నులు అదనం)

ఇంతకంటే అదనంగా చెల్లించకండి!

మీ అవసరాలను అధికార నియుక్తులైన డన్‌లప్ డీలర్ల వద్దనుంచే పొందండి.

డన్‌లప్ రబ్బరు కంపెనీ (ఇండియా) లిమిటెడ్ వారిచే ప్రకటితము

DCTC-38A TEL



ఇదుగో అదునాతనమైన అందమైన విధానము- మీ ఇంటిముందు లాన్, డ్రైవ్‌వే, గేటు, పార్కు

మొదలైన వాటికి లైటు-అతి తక్కువ నిర్వాహకపు ఖర్చుతో—

ఫిలిప్స్ పోస్ట్-టాప్ లాంతరు

ఫిలిప్స్ పోస్ట్-టాప్ లాంతరు చూడడానికి అందంగా ఉంటుంది. కొంచెం ఆగండి స్విచ్ వేసేదాకా. కాంతివంతము ప్రకాశవంతముతో సహజమైన వెన్నెలలాగే ఉంటుంది. ఇంత ప్రకాశవంతమై లైటుకు ఖర్చు ఎంత తక్కువో మీకే ఆశ్చర్యకరంగా ఉంటుంది. దానికి కారణము ఫిలిప్స్ పోస్ట్-టాప్ లాంతరుకి 80W మరియు 125W మెర్క్యురీ వేపరు బల్బులను ఉపయోగిస్తారు. ఇవి అదేవాటేజీగల మామూలు సాధారణ బల్బులకంటె మూడు రెట్లు అధికంగా కాంతినిస్తాయి! ఫిలిప్స్ పోస్ట్-టాప్ లాంతరు నిర్వాహకపు ఖర్చు లెక్కకు రానంత తక్కువగా ఉంటుంది. ఎందుకంటే వ్రతి విడి భాగము ఎంతమాత్రము తుప్పుపట్టదు. ఏళ్ల తరబడి విశిష్టంగా పనిచేయడానికి పరీక్షకావింపబడ్డాయి.

మీ ఫిలిప్స్ లైట్ డీలరును ఎందుకు కలుసుకోకూడదు? అందమైన లైటింగ్ పై పుల్యంగా లాభదాయకంగా ఫిలిప్స్ పోస్ట్-టాప్ లాంతరును ఏర్పాటు చేయడానికి అతడు సహకరిస్తాడు.

ఫిలిప్స్ పోస్ట్-టాప్ లాంతరు నిర్వహణ అతి సులభము ఎందుకంటే

* బలిష్ఠమై తుప్పుపట్టని అల్యూమినియం కెనాపీ
* చాలా దిట్టమై తుప్పుపట్టని అల్యూమినియం సెంటరు పీసు
* మంచి మన్నిక కల్గిన తుప్పుపట్టని అల్యూమినియం అలాయితో చేయబడిన పోల్ మౌంటింగ్ పీసు
* అందమైన పిన్‌స్పాట్ ఓపల్ అక్రిలిక్ కవరు

చివరకు మితవ్యయానికి ఫిలిప్స్‌నే కోరండి

PHILIPS

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ మార్గశిర శు॥ చవితి 1964 నం॥ డిసెంబరు 8 మంగళవారం
సుం॥ చవితి సా. 5-27; ఉత్తరాషాఢ ప. 3-16; వర్జ్యం రా. 7-44 ల 9-31 కు.
శు॥ పంచమి డిసెంబరు 9 బుధవారం
బు॥ పంచమి రా. 7-51; శ్రవణం సా. 6-7; వర్జ్యం రా. 10-31 ల 12-17 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుటికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ మార్గశిర శు॥ చవితి
మంగళవారం

లండన్ చర్చలు

ప్రధాని శాస్త్రి లండన్ యాత్రవల్ల కొన్ని ముఖ్యాంశాలు విశదమైనాయి. ఇతర రాజ్యాలలో తనలాగే అధికారంలోవున్న వ్యక్తులతో మంతనాలు సాగించడంలో భారత ప్రధాని మర్యాదతోపాటు గట్టితనాన్ని, మార్దవంతోపాటు పట్టుదలను ప్రదర్శించగలరన్న విషయం తేలింది. నెహ్రూ అనంతరం శ్రీ శాస్త్రి ప్రారంభించిన "నూతన" విధానాలు (అంటే, పూర్వవిధానాలకు ఆయన దిద్దిన కొత్తమలుపులు) సత్ఫలితాలు ఇస్తున్నవన్న మరో విషయంకూడా స్పష్టపడింది.

ముఖ్యంగా నాల్గవ ప్రణాళిక విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ చూపిస్తుందని శ్రీ విల్సన్, శ్రీ జార్జిబ్రౌన్‌లు హామీ ఇచ్చారంటే, అది శ్రీ శాస్త్రి ప్రదర్శించిన వాదనైపుణికి, నచ్చచెప్పగల సామర్థ్యానికి ప్రథమ ఉదాహరణంగా పేర్కొనవలసి వుంటుంది.

శ్రీ శాస్త్రి యాత్రపై బ్రిటిష్ పత్రికలు ప్రచురించిన వ్యాఖ్యానాలు పరిశీలిస్తే ఈ విషయం చాలా స్పష్టంగా విశదమౌతుంది. భారతప్రధాని బ్రిటన్‌లో కొత్తగా అధికారంలోకి వచ్చిన కార్మిక ప్రభుత్వం నాయకులతో (ముఖ్యంగా ప్రధాని శ్రీ విల్సన్‌తో) మంతనాలు జరపడానికి వెళ్ళారు; వెళ్ళి ఆ కార్యాన్ని జయప్రదంగా నిర్వహించుకొని తిరిగివచ్చారు. లండన్‌లో జరిపిన సమాలోచనలవల్ల ఉభయ దేశాల సంబంధాలుసన్నిహితం కాగల అవకాశం ఏర్పడిందని, ఈమంతనాలుప్రయోజనకరంగా జరిగాయని వారు సంతృప్తి వెల్లడించ గలిగారు.

బ్రిటిష్ ప్రధానితోను, ఇతర నాయకులతోను ఒక్క భారత దేశానికి సంబంధించిన ముఖ్య సమస్యల విషయమే గాక, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలనుకూడా చర్చించారు. భారత్‌కు చైనా వల్ల ఏర్పడిన ఉపద్రవాన్ని గురించి, చైనా అణుబాంబు పరీక్ష విషయం, ఇతరసమస్యలు కూడా వారు చర్చించినట్లు స్పష్టపడుతున్నది.

ఇప్పుడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న భయంకరమైన సమస్యలలో అణ్వస్త్ర విస్తరణ సమస్య ఒకటి. ఈ సమస్యపై శ్రీ శాస్త్రి, శ్రీ విల్సన్‌తో జరిపిన చర్చలవల్ల పాశ్చాత్య రాజ్యాల అణ్వస్త్ర విధానం లోనే కొన్నిమార్పులు రాగల సూచనలువున్నవని 'గార్డియన్' పత్రిక వ్రాస్తున్నది. న్యూఢిల్లీలో విలేఖరులు వేసిన ప్రశ్నలకు శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో తాను చేసిన సూచనల వివరాలేమిటో చెప్పడానికి నిరాకరించినా, బ్రిటిష్ పత్రికలు ఆసూచనలను గురించి అప్పుడే వ్రాశాయి.

అణ్వస్త్రాలు లేని రాజ్యాలకు, అణ్వస్త్రాలు నిర్మించగల శక్తి వుండి వాటిని అనేక కారణాల వల్ల నిర్మించ రాదనుకుంటున్న రాజ్యాలకు 'అణ్వస్త్ర రక్షణకు సంబంధించిన' హామీని సమకూర్చాలన్నది శ్రీ శాస్త్రి పథకంలో ప్రధాన విషయమైనట్లు తెలుస్తున్నది. ఈ పథకం ప్రకారం ఇటు పాశ్చాత్య రాజ్యాలు, అటు రష్యా కూడా ఇటువంటి హామీ సమష్టిగా ఇవ్వాలి. అప్పుడు ఇతర రాజ్యాలకు అణ్వస్త్ర వ్యాప్తి జరగకుండా వుండే అవకాశం ఏర్పడుతుంది. ఒక్కమాటలో శ్రీ శాస్త్రిపథకం 'సమిష్టి అణ్వస్త్ర రాజ్య ఒప్పందం; అణ్వస్త్రాలు తక్కిన రాజ్యాలకు సంరక్షణ"గా వుండాలన్న దేనని 'గార్డియన్' పత్రిక అంటున్నది.

ఇట్లా శ్రీ శాస్త్రి ఇప్పుడు ఈ లండన్ యాత్ర ద్వారా భారతదేశానికి సంబంధించిన ఒక కొత్త వైఖరిని, ఒక కొత్త దృక్పథాన్ని అంతర్జాతీయ రాజకీయ రంగంలో ప్రవేశపెట్టగలిగారు.

వాషింగ్టన్‌లో బ్రిటిష్ ప్రధాని

విమానాశ్రయంలో రస్క్ స్వాగతం

వాషింగ్టన్, డిసెంబరు 7: అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్‌తో మంతనాలకుగాను బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ గతరాత్రి ఇక్కడకు చేరుకున్నారు. ఇవ్వాళనే ఆ మంతనాలు ప్రారంభం అవుతాయి.

బ్రిటిష్ ప్రధాని విమానంలో ఇప్పటికి సమీపంలోవున్న ఆండ్రూస్ విమానబల స్థావరంలో దిగినప్పుడు ఆయనకు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ ప్రభృతి ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

బ్రిటన్‌లో విన్న అమెరికాకు బయలుదేరబోతూ పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో శ్రీ విల్సన్ తాను వాషింగ్టన్‌లో వచ్చిన రాజ్యాలకు సంబంధించిన అన్ని సమస్యలను గురించి చర్చించవచ్చునని స్పష్టంచేశారు.

దూరప్రాచ్య వ్యవహారాలకు సంబంధించి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ మలేషియా రక్షణకు బ్రిటన్ నూటికినూరుశాతం సహాయం చేస్తుందని శ్రీ విల్సన్ నిశదం చేశారు.

పోతే ఇప్పుడు అమెరికాలో జరిగే మంతనాలలో అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్, ప్రధాని శ్రీ విల్సన్‌లు చాలా సమస్యలపై చర్చలు జరుపుతారు. రష్యాలో వచ్చిన మార్పులదృష్ట్యా ప్రాచ్యశ్చిమరాజ్యాలమధ్య సంబంధాలు, బ్రిటిష్ ఆర్థికసమస్యలు, కాంగో, దక్షిణవియత్నాం మొదలైన సమస్యలపై వీరు చర్చలు సాగించవచ్చునని తెలుస్తున్నది.

రిటైర్డు టీచర్లకు పింఛన్ పథకం

అమలుకు ప్రభుత్వయోచన

ఏలూరు, డిశంబరు 7: పదవీ విరమణ చేసి, నజీవులైవున్న ఉపాధ్యాయులకు కూడా పింఛన్ యిచ్చే పథకాన్ని ప్రభుత్వము వారాలో పన్నుతారని రిటైర్డు టీచర్ల రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ పోకల సత్యనారాయణ చెప్పారు.

గత ఆదివారం శ్రీ దేశిరాజు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన పశ్చిమగోదావరిజిల్లా రిటైర్డు టీచర్లసభలో పై విషయాన్ని ఆయన వెల్లడించారు.

సాహిత్యమండలి ఆవరణలో శనివారం రాత్రి "పరివర్తనము" నాటకమును ఏలూరు పట్టణ ఉపాధ్యాయ సంఘంవారు ప్రదర్శించారు. (స్వ. వి.)

శ్రీ హోంగార్డుల యూనిట్ ప్రారంభం

మద్రాసు, డిశంబరు 6: మద్రాసునగర హోంగార్డుబలంలో 110 మంది స్త్రీలతో స్త్రీవిభాగం ఒకటి ఆరంభించబడింది. వేడుకలు ప్రమాణస్వీకారంచేశారు.

చైనా కార్మికుల దుస్థితి

చైనాలో ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి ప్రధానంగా కమ్యూనిస్టులే కారకులయినా వారి పద్ధతులతో చెరుకుబడిన అనేక సమస్యలు విషం కావటంతో 1930 నటికే కార్మిక సంఘాలలో వారి సంబంధాలు క్షీణించనారంభించాయి. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినాటికి ఎక్కువ కార్మిక సంఘాలు కమ్యూనిస్టులు కానివారి చేతులో ఉండిపోయినాయి. అధికారం హస్తగతం చేసుకోగానే తమ ఆధీనంలోలేని కార్మిక సంఘాలన్నీ రద్దుచేసి అఖిల చైనా కార్మిక సంఘాల సమాఖ్య అనే సంస్థ స్థాపించి అన్ని కార్మిక సంఘాలు దీనికి అనుబంధంగా ఉండాలని నిర్ణయించారు.

అఖిల చైనా కార్మికుల సమాఖ్య ఉన్నతాధికారులు అంటూనూ తప్పనిసరిగా కమ్యూనిస్టుపార్టీ సీనియర్ సభ్యులై ఉంటారు. దీనినిబట్టే కార్మిక సంఘాలు కార్మికుల జబ్బులు కలుగుతాయని హిత బోధల్ని చెస్తూ ఉంటుంది. నూతన వంట విధానాలను ప్రచారం చెస్తారు. ఒకసారి అన్నాని నూనూలుగా వండి తిరిగి నీరుపోసి ఉడకబెట్టినట్లయితే పదార్థ పరిమాణం పెరుగుతుందట. అవిధంగా తక్కువ బియ్యంతో ఎక్కువ మందికి సరిపడే భోజనం తయారుచెయవచ్చునట. ఇక గృహ వసతి సంగతి చూస్తే "స్థానాలు గదులు, వంట గదులు కూడా నిద్ర పోవటానికి ఉపయోగించవలసి వస్తోందని ఒకే గదిలో 7, 8 మంది నివసిస్తున్నారని ఒకే శయ్యపై అన్నా చెల్లెళ్ళు కూడా పవళించవలసి వస్తోంద"ని "ఇస్టర్ మంథలీయా డైరీ" వ్రాస్తోంది.

విరామ సమయాల్లో కార్మికులకు గతంలో జరిగిన "అమానుష కృత్యాల" గురించి తమకు జరిగిన కష్ట నష్టాలను గురించి ఇప్పటి ప్రభుత్వం చెస్తున్న "సౌకర్యాలను" గురించి పాటలు బోధిస్తూ ఉంటారు. తైవాన్ విముక్తిని గురించో అమెరికా దురాక్రమణను గురించో పార్టీ కార్యకర్తలు ఉపన్యసిస్తూ ఉంటారు.

కార్మికులకోసం, రైతులకోసం ప్రవరించే నవలలో ఒక భూస్వామి ఒక పేద రైతు కుమార్తెను బలాత్కారం చెయటమో, ఎర్ర స్థైర్యఘన కార్మికులో ఇతివృత్తంగా ఉంటుంది. మావో రచనలు సరేసరి. ప్రతినిత్యం వల్లించవలసిందే. మావో చిత్రపటం ప్రతిష్ఠాత్మకతీరులోను కార్మికులను ఒకటి కనిపెడుతూ ఉంటుంది. మావో సూక్తి గురించిన పాటలు, పద్యాలు స్కూళ్ళలోను కర్మాగారాలలోను ఆలాపిస్తూ ఉంటారు.

ఈవిధంగా చైనా కార్మికులు తమ వ్యక్తిత్వాన్ని కోల్పోయి, కమ్యూనిస్టు యంత్రాంగంలో ఒక మరగా తయారై ఉన్నతి సాధనకు ఒక బానిసగా మాత్రమే తయారవుతున్నారు.

(కే. ఇ. ప్రెస్టీజ్ ఆధారంగా)

శ్రీ
వి. జగపతిరావు

శ్రేయస్సు కొరకునాక పార్టీ ఆదేశాలు అమలు జరిపించేటట్లు చెయటానికేనని పూహించవచ్చును. కమ్యూనిస్టులు ప్రతిరోజు అయిన లిజిలేషన్ డెయులీ అన్నట్లు కార్మిక సంఘాలు పార్టీకి లోబడి, పార్టీకి జన సామాన్యానికి వారధిగా ఉంటవి. 1959 లో సమాఖ్య అధ్యక్షుడు కూడా "కార్మిక సంఘాల ప్రధాన కర్తవ్యం పార్టీతో సహకరించటమేనని ప్రకటించాడు.

ప్రతి సంవత్సరం కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర మున్సిపల్ స్థాయిలో వారు సాధించవలసిన ఉత్పత్తి కోటాలను నిర్ణయిస్తుంది. ఈ లక్ష్యాలను సాధించటానికి ఆ యా ఫ్యాక్టరీ నిర్వాహకులు తమ ఆధీనంలోని కార్మికులవద్దనుంచి పోటీ తీసుకుంటారు. ఈ విషయంలో కార్మికులు ఏ విధమైన బేదాభిప్రాయాలుగాని అసమానాలుగాని వెల్లడించిన తీవ్ర పరిణామాలకు, క్రమశిక్షణ చర్యలకు గురికావల్సి వస్తుంది. పార్టీ నిర్ణయించిన లక్ష్యాలను నెరవేర్చి తీరవలసిందే. కార్మికులు సరిగా పని చేసు నోరి లేనిది కనిపెట్టటానికి 'కాడర్స్' అని పార్టీ సభ్యులు నియమించబడతారు. ఈ కాడర్సు కార్మికులు స్వంత విషయాలలో జోక్యం కలుగచేసుకోవటానికి కూడా అధికారం ఉంటుంది.

ఉత్పత్తి లక్ష్యాలు ఆ పోటీ కారణంగా క్రమేపీ పెరుగుతూ ఉంటాయి. ఏ ఫ్యాక్టరీ కార్మికులైనా నిర్ణయించిన లక్ష్యాలను అధిగమించినట్లయితే వారికి బోనస్ ఇచ్చే మారుగా నిర్ణయించిన లక్ష్యం బహు తక్కువగా ఉందని మరునటి సంవత్సరం హెచ్చుగా నిర్ణయిస్తారు.

తక్కువ కాలంలో కొద్దిమందితో ఎక్కువ ఉత్పత్తి చెయటానికి, యంత్ర సామగ్రి సంస్కరించటానికి కార్మికులనుంచి సలహాలు కోరుతూ ఉంటారు. ఇటువంటి సంహాలు ఇవ్వలేని కార్మికులను పనిపాట్లలో ఆసక్తి చూపించలేదని విమర్శించుతూ ఉంటారు. ఆత్యాశతో నిర్ణయించిన లక్ష్యాలను అందుకోవటానికి రిటైర్డులను పిల్చి పుచ్చుకొంటున్నవారి చెత కూడా పని చెయించుచున్నారని "పీపుల్స్ డెయిలీ" 1960 జనవరిలో వ్రాసింది.

అంతేకాదు. ఒక ఫ్యాక్టరీకి మరొక ఫ్యాక్టరీకి ఉత్పత్తి విషయంలో పోటీలు పెడుతూ ఉంటారు. 1960 లో 260 ఫ్యాక్టరీలలో ఇటువంటి పోటీలు పెట్టటం జరిగిందట. ఇంతకన్నా దారుణం ఏమంటే ప్రకృతి వైపరీత్యంవల్లగాని మరేవిధంగా గాని ఏ ఫ్యాక్టరీకైనా నష్టం వచ్చినట్లయితే అందులో పనిచేసే కార్మికుల జీతంలో కోత పెట్టి ఆ నష్టాన్ని భర్తీ చెస్తారు. ఈ విధంగా 1956 లో హునన్ రాష్ట్రంలోని పీపర్ అంబర్లిల్లా కంపెనీకి నష్టం వస్తే కార్మికుల జీతం 30 శాతం తగ్గించారు. అప్పటికైనా నష్టం పూడక పోతే టప్పటికి మరో 20 శాతం కోత పెట్టారు. ఇటువంటి దారుణాలు ఏవిధంగాను కార్మిక సంఘానికి ఫిర్యాదు చెయటానికి వీలులేదు. ఒకవేళ కొంతమంది సాహసించినా అందుకు తగిన ఫలితం అనుభవిస్తారు. పార్టీ ఆదేశాలే కార్మిక సంఘాలకు ప్రధానం. కార్మికులు కేవలం నిమిత్తమాత్రులు.

పని గంటలు కూడా అధికంగా ఉంటాయి. "పొప్ ముందంబ" ఉద్యమం మొదలు పెట్టినప్పుడు కొన్ని ఫ్యాక్టరీలలో కార్మికులు నిర్విరామంగా మూడు రాత్రులు మూడు పగళ్ళు కూడా పని చెసి వారి నిర్ణీత లక్ష్యాలను సాధించారని "పీయాన్ డైలీ" పేర్కొన్నది. చాలా కర్మాగారాలు ఏడు ప్రమాదంగా జబ్బు చెస్తే తప్ప కార్మికులకు సెలవు మంజూరుకాదు. కొద్ది కొద్దిగా అనారోగ్యంగావున్న ఫ్యాక్టరీకి పోబరు కావల్సిందే. ఒకవేళ సెలవు మంజూరు చేసినా ఆ విలువ తరువాత ఎక్కువ గంటలు పని చేయాల్సి ఉంటుంది. స్త్రీలకు ప్రసూతి శలవులుకూడా నిరాకరించడం కద్దు. కొన్ని సందర్భాలలో ప్రసూతి అయిన మూడవ రోజునే పనిలో చేరవలసిందని ఆదేశింపటం పరిపాటి. అంతేగాక పనిచేసే స్థలంలోనే భోజనం చేయటం మామూలుగా కొంత కాలాన్ని పిదపు చెయటం ఉత్పత్తిని పెంచటానికి దోహదమవుతుందట.

ఇక జీతాలు వంగతి చూస్తే మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఒకవారిది కుటుంబానికి కనీస ఖర్చుకింద నెలకు 47 యూవాన్‌లు కావాలని ఒకానొక సర్వే ప్రకారం తేలగా ప్రభుత్వం ఇచ్చేది 23 యూవాన్‌ల నుంచి 40 యూవాన్‌ల వరకు మాత్రమే. ఆహార పదార్థాల తయారీ మాత్రం విశదీకరంగా పెరిగిపోతున్నాయి. ఆహార కొరత ఏర్పడి నప్పుడల్లా ప్రభుత్వం మితంగా తినాలని, ఎక్కువగా తినటంవల్ల అనారోగ్యమని మాట్లాడుతూ మరీ అనలసలుమనీ మీదు మిక్కిలి దానివల్ల ఉదర సంబంధమైన జబ్బులు వస్తాయని ప్రచారం చేస్తారు.

భూసంస్కరణల అమలులో జాప్యం

రాష్ట్రపతి నిశితవిమర్శ: గాంధీజీ. భావేల పథాన్ని అనుసరించాలని హితవు

వార్ధా డిశంబరు 7: ప్రపంచం యిప్పుడు ఒకగొప్ప ప్రతిష్టంభనను ఎదుర్కొంటున్నదనీ, విజ్ఞతకు విజ్ఞతకు తావులేని ఒకరమైన మేధాశక్తి అమోఘంగా పెరిగిపోతున్నదని రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వార్ధా శిక్షామండలి స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతూ తెలియజేశారు.

ఈ సందర్భంలో అయన భూసంస్కరణను ప్రస్తావించి దేశంలో ఆహార పరిస్థితి యిట్లా ఉండటానికి కారణం ఏమిటని తీవ్రమైన భూసంస్కరణలను మనము ప్రవేశపెట్టలేక పోతున్నాము. ఇమీందారీలను, మిరాసిదారీలను మనము రద్దుచేశాము. కాని భూహామందులు యింకా అట్లాగే ఉన్నారు. మన శాసనసభలు లగు విధమైన శాసనాలను ఆమోదించలేకుండా ఉన్నాయి: అని: దానిలో అట్టి కూరుకొని పోవటమే అందుకుకారణం అని రాష్ట్రపతి స్పష్టం చేశారు.

పరిణామం మందగించినప్పుడే విప్లవము సాంఘిక కల్లోలము సంభవిస్తాయనీ, కాబట్టి ఇలాంటి వాటికి అస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని డా. రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

ఆత్మ సంయమనాన్ని అనుష్ఠించటం ద్వారాను, భోగభాగ్యాలను తృణీకరించటం ద్వారాను, అవసరమైతే, మానవుని సరువు ప్రతిష్ఠల సముపార్జనకు ప్రాణాలను త్యాగం చేయటం ద్వారాను మహాత్మాగాంధీ ఆచార్య భావేలాంటి మహనీయుల అడుగుజాడలో నడవ నలసినదిగా ఆయన ఉద్బోధించారు.

ఐశ్వర్యం, ఒక ధర్మనిధి అనీ, ఆధ్యాత్మిక సంపత్తి ప్రయోజనానికి ప్రవర్తకు దానిని వినిమయం చేయాలని సూచించిన గాంధీజి సూక్తిని రాష్ట్రపతి యీ సందర్భంలో ప్రస్తావించారు.

గాంధీజీ మనకు నిరిధమైన ప్రాపంచిక సంచయాన్ని యిచ్చిపోలేదు. ఆత్మ సంయమము, భోగభాగ్యాల తృణీకరణ జీవిత త్యాగాల ద్వారా దేశానికి కీర్తి ప్రతిష్ఠలను చేకూర్చారు." అని చెప్పారు.

భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాజీ కొనసాగిస్తున్న కృషి ఉదహరించి, అధికంగా భూములున్న వారిలో పాలుకొనిపోయిన స్వప్రయోజనాలను తీసివేయటానికి ఆచార్య భావేయిప్పుడు యత్నిస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు.

దయాధర్మాలే మనుష్యులను నిజమైన మానవులుగా చేస్తాయి. అని లేకపోతే వారు కేవలం మానవపశువులు' అన్నారు.

మేధా సంపత్తివల్ల కీర్తి ప్రతిష్ఠలు గావచ్చు, కాని దానివల్ల అపాంభావంగూడా పెరుగుతుంది. మేధా ఐశ్వర్యాలు, కుటిలత్వానికిగూడా కారణం అవుతాయి.

భారతదేశం పటిష్ఠమైనజాతి కావాలన్నట్లయితే యిప్పుడు ముఖ్యంగా కావలసినది మేధస్సుకు సంబంధించిన నిజాయితీ.

విద్యార్థులు యీ విధమైన నిజాయితీని పెంపొందించుకొని దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావటానికి యత్నించాలి" అన్నారు.

ప్రతిదీ భగవంతుడే యిచ్చాడని చెప్పటం బుద్ధి హీనమనీ, యీ బుద్ధిహీనతకంటే పెద్దపాపం యింకొకటిలేదనీ, బుద్ధిహీనులైనవారు, తమ అదృష్టం గ్రహాల్లో ఉన్నట్లు భావిస్తారని రాష్ట్రపతి తెలియజేశారు.

తెలివైనవారు అట్లాకాకుండా, అదృష్టం అన్నది మానవయత్నంలోనే ఉన్నదని విశ్వసిస్తారన్నారు. ప్రపంచంలో జరుగుతున్న మహాత్కార్యాలు, మానవయత్నంవల్లనేగాని అదృష్టంవల్ల కాదన్నారు.

భావేతో రాష్ట్రపతి గోష్ఠి

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, నాగపూర్ నుంచి వార్ధాకు వచ్చేటప్పుడు దారిలో పౌనార్ ఆశ్రమంవద్ద ఆగి, ఆచార్యభావేనును కలుసుకున్నారు. నుస్సీగా ఉంటున్న భూదానోద్యమ నాయకునితో రాష్ట్రపతి ఒక అరగంటపైగా గోష్ఠి జరిపారు.

వచ్చే వరదలకు ధవళేశ్వరం ఆనకట్ట నిలబడలేదు

జాతీయసమస్యగా పరిగణించి రెగ్యులేటరు నిర్మాణానికిపూనుకోవాలని డా॥కనకరాజు హెచ్చరిక

('ఆంధ్రపత్రిక' పత్రినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6: ధవళేశ్వరంవద్ద గోదావరిపై ఆనకట్టనుగురించి వెంటనే తగు శ్రద్ధ తీసుకొనకపోతే వచ్చే ఏడాది వరదలకు ఆనకట్ట నిలవకపోవచ్చుననిఅందువల్ల రాబోయే వేసవికాలంలోగా అక్కడ బ్యారేజి కట్టడానికి పూనుకోవలసివున్నదని నిన్న సాయంత్రం శాసన పరిషత్తులో జరిగిన ఆహార పరిస్థితిపై చర్చలో మాట్లాడుతూ డా. తోలేటి కనకరాజు హెచ్చరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

ఒకప్పుడు గోదావరిపై గన్నవరం వద్దవున్న ఆక్విడక్టు దెబ్బతిన్నది. తరువాత కృష్ణా ఆనకట్ట పోయింది. మరల గోదావరికి వరదవస్తే ఆనకట్ట పగులుతుంది. క్రితంసారి రాజమండ్రివద్ద గట్టుకు గండివడడం వల్ల ఆనకట్ట నిలబడింది, వర్షాకాలంలోగా రెగ్యులేటరు బ్యారేజి కట్టకపోతే ఆనకట్ట తప్పక దెబ్బతింటుంది. ఈ ఆనకట్ట ఒక్క తూర్పు గోదావరిజిల్లా సమస్యకాదు. దీనివల్ల దేశానికి అంతకు ఉపకారం జరుగుతున్నది. అందువల్ల ఇది జాతీయ సమస్య. ఇక్కడ వందే వంట దేశానికి అంతకు పంపుతున్నారు. ఆహార సమస్యను తీర్చడానికి ఈ ఆనకట్ట ఎంతో ముఖ్యం. దీనికి డబ్బులేదంటారా? కేంద్ర ప్రభుత్వాన్ని అడగండి. కేంద్రంనుంచి అడ్వాన్సుగా గాని ఋణంగా గాని తీసుకోండి. 'అధారం మీ సమస్య కాని మాదికాదు' అని చెప్పండి. నాగార్జున సాగరుకంటె ముఖ్యం ఇది, మీన మేషాలు లెక్కపెడుతూ కూర్చునే సమయం కాదిది. ఆనకట్టకు ప్రమాదంవస్తే మనం ప్రజలవద్దకు వెళ్ళలేం. వారు మనలను మన్నించరు ఏమిచేస్తారో చెప్పలేను."

కాంగో యుద్ధంలో కైజీతపు సైన్యం

లియోపోల్డ్‌విల్, డిశంబరు 6: స్టాన్లీవిల్‌కు ఎదురుగా కాంగోనది అవలిగట్టుకువేళ్ళక్కడ ఆగ్రస్థావరాన్ని ఏర్పాటుచేసుకోవాలని యోచిస్తే ప్రభుత్వం సైన్యాలుచేసిన ప్రయత్నంలో ఆ సైన్యంలోని అనేకమంది శ్వేతజాతి కైజీతపు సైనికులను విప్లవకారులు నరికివేశారు.

ఇప్పుడు ఇంకా అక్కడ భయంకరమైన యుద్ధం నడుస్తున్నది.

15 రోజుల్లో బియ్యం రేషన్ పెరిగే సూచన

మద్రాసు, డిసెంబర్ 6: మద్రాసునగరములో కుటుంబకార్డులను అనుసరించిఇస్తున్న రేషన్‌లో బియ్యపుకోటా పెరగవచ్చునని, ఇంకా 15 రోజులలో ఈ పెంపుదల జరగవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు సూచించారు.

ప్రస్తుతం ఈ కోటా మనిషికి 1½ శీటర్లుగావుంది. ముఖ్యమంత్రి చెప్పినదాన్నిబట్టి ఈ బియ్యపుకోటా 2 శీటర్లు కావచ్చు.

సాయుధబలాల పతాక దినోత్సవం

రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రక్షణమంత్రుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 7: సాయుధబలాల పతాక దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ మన సాయుధ బలాలకు శుభాకాంక్షలను, వారు నిర్వహిస్తున్న కష్ట సాధ్యమైన బాధ్యతలవల్ల జాతి యొక్క ప్రశంసలను తెలుపుతూ ఒక సందేశం జారీచేశారు.

డిశంబర్ 7, సాయుధబలాల పతాకదినోత్సవంగా పరిగణించబడుతున్నది.

'సాయుధబలాల పతాక దినోత్సవం జరుపుకుంటున్న యీ రోజున' పతాక దినోత్సవ నిధికి శక్తికొద్దీ విరాళాలు యివ్వవలసినదిగా మనదేశీయు లందరకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాత్రింబగళ్లు మన సరిహద్దులను రక్షిస్తూ మన పవిత్ర భూమిని కాపాడటంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్న మన సైనిక వీరులను జాతి ఎంతో ఋణపడిఉంది. ఆ ఋణాన్ని కొంతైనా తీర్చుకోవాలంటే, ఈ నిధికి శక్తికొద్దీ విరాళాలివ్వాలి' అని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌గూడా సందేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంలో శ్రీ చవన్, బొంబాయిలో ఫిబ్రవరి తారీఖు ఏర్పాటు చేసిన 'హమారే జవాన్' అనే ఉత్సవంలో ప్రసంగిస్తూ పతాక దినోత్సవాన్ని ధనవిషయంగావేగాక, మనదేశ రక్షణలో ప్రాణార్పించిన వీరులను స్మరించే విషయంలోగూడా విజయవంతం చేయవలసినదిగా ఉద్బోధించారు.

రాజకీయ వేత్తలకు ఎక్కువ అధికారాలు

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ హెచ్చరిక

మద్రాసు, డిశంబరు 6: రాజకీయవేత్తలకు ఎక్కువ అధికారాలుఇస్తే దేశంలో నియంతృత్వం ఏర్పడగల ప్రమాదం సంభవించగలదని ఒకసభలో మాట్లాడుతూ డా. లక్ష్మణస్వామి మొదలియార్ హెచ్చరించారు.

రాజకీయవేత్తల కార్యక్రమాలు అత్యాశలతో కూడివుంటాయని, వాటికి వాస్తవపరిస్థితులతో సంబంధంవుండదనిగూడా ఆయన అన్నారు.

లయన్స్ ఇంటర్నేషనల్ 304 జిల్లా (దక్షిణం) ప్రాంతీయ మహాసభను డా. మొదలియార్ ప్రారంభించారు.

ఈ సభలకు ఆంధ్రప్రదేశ్‌నుంచి కూడా ప్రతినిధులు వచ్చారు.

కాకినాడ, డిసెంబరు 5: కాకినాడ సరస్వతి గానసభ కార్యనిర్వాహక వర్గమువారు ప్రఖ్యాత వాయులీన విద్వాంసులు శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి మరణానికి సంతాపము, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానము గావించారు. శ్రీ నాయుడుగారు సరస్వతి గానసభలో యావజ్జీవిత సభ్యత్వము పొందియున్నారు. (స్వ. వి.)

దినఫలం

8-12-1964 మంగళవారం

[శకనం॥1886 మార్గశిరమాసం॥17]

మేషం:
(అశ్వి, భర, కృ 1 పా)
ఈదినం మీరు ప్రయత్నించిన పనులన్నీ వెంటవెంటనుగాని ఫలితం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో గౌరవం బాగా ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు. అశ్విని నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే సాయంత్రం బాగా ఉండవచ్చును.

వృషభం:
(కృ 2,3,4 పా, రోహిణి, మృ 1, 2 పా)
ఇంతవరకు మీకు అడ్డంగా కలిగించిన వ్యవహారాల్లో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. నూతన వ్యవహారాలు అంత ప్రత్యేకంగా ఉండవు. ఆర్థిక వ్యవహారాలు సావకాశంగా ఉంటాయి. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులకుమాత్రం సాయంత్రం బాగా ఉండకపోవచ్చును.

మిథునం:
(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)
వృత్తి వ్యాపారాల్లో లక్ష్మికంగా చికాకులు కలుగవచ్చును. మీరు ఇతరులకు ఉపకారం చెయుదామన్నా మీకు అపకారం కలగ గల సూచనలు ఉన్నాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉండవు. ప్రయాణాల్లో వాయిదా వేయడం మంచిది. పునర్వసూ నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం:
(పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతున్నవి విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశంలేదు. వృత్తిలో ఉత్సాహకరమైన పరిణామాలు కలగవచ్చును. కుటుంబ సంతోషం లభిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే సాయంత్రం బాగా ఉంటుంది.

సింహం:
(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)
వృత్తి వ్యాపారాల్లో సాటివారితో మాటపట్టింపులు రాగల సూచనలు ఉన్నాయి. కోర్టు వ్యవహారాల్లో అనవసరమైన చికాకులకు గురి కావచ్చును. ప్రయాణాలు ఫలించక పోవచ్చును. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చెయుడం తగదు. పుబ్బా నక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య:
(ఉత్తర 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా)
భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా

సిరిమావో నియంతృత్వ శక్తులతో తెగతెంపులు

మాజీమంత్రి శ్రీ పి. డిసిల్వా ప్రకటన: ప్రధానమంత్రి ఆరోపణకు సమాధానం

కొలంబో, డిశంబరు 6 : 'వ్యక్తిగతదూషణలకు దిగటం, ప్రజాజీవితంలో చేయరాని పనులంటూనికి ప్రయత్నిస్తున్న ఉదాత్తసిద్ధాంతాలను కూలద్రోయటమే లక్ష్యంగా' అని సిరిమావో బండారనాయకే మంత్రివర్గంలో మాజీమంత్రి శ్రీ పి. పి. డి సిల్వా చేసు తెలిపజేశారు. వీరు ప్రతిపక్షంలో చేరిపోవటం వల్లనే శ్రీలంకలో గురువారంనాడు సింహళ ప్రభుత్వానికి ఓటమి తటస్థించింది.

ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకే శుక్రవారంరాత్రి చేసిన ప్రకటనలో, శ్రీ డిసిల్వా చర్యను నమ్మకద్రోహంగా అభివర్ణించి ఉన్నారు.

శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ, వ్యక్తియ ప్రధాని శ్రీ బండారనాయకే సిద్ధాంతాలను విపరిస్తూ, శ్రీ బండారనాయకే మానవతా ఆదర్శవాదాల అడుగు జాడల్లో నడుస్తున్నతాము అభివృద్ధి నిరోధకమైన నియంతృత్వ శక్తులతో తెగతెంపులు చేసుకున్నట్లు శ్రీ డి. సిల్వా తమ ప్రకటనలో పేర్కొన్నారు. వేదు సింహళ ప్రజలు, స్వాతంత్ర్య దానిసత్వాలలో ఏదో జీకదానిని ప్రజాస్వామిక పద్ధతులలో ఎంచుకోటానికి యిప్పుడు అవకాశం లభించిందన్నారు.

కాంగ్రెసు కార్యవర్గం భాళీకి విజయలక్ష్మి

లక్నో, డిశంబరు 6: శ్రీ రాజగోపాలన్ మృతితో కాంగ్రెసు కార్యవర్గంలో ఏర్పడిన భాళీకి జరిగే ఉపఎన్నికకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఎం.పి.ని నిలబెట్టాలని ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కాంగ్రెసు నాయకులు కోరుకల్పిస్తున్నారు.

భారత జాతీయ కాంగ్రెసు దుర్గాపూర్ లో సమావేశమైనప్పుడు ఈ ఉపఎన్నిక జరుగవచ్చునని ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడు ఇక్కడ చెప్పారు.

ఈ భాళీకి పోటీపేయవలసిందిగా శ్రీమతి పండిట్ దగ్గరకువెళ్లి అడుగుతున్నట్టు అయన తెలియచేశారు.

ఏ. ఐ. సి.సి సభ్యులు ఎన్నుకున్న ఏడుగురు కార్యవర్గం సభ్యులలో శ్రీ రాజగోపాలన్ ఒకరు. కాంగ్రెసు నిబంధనావళి ననుసరించి కాంగ్రెసు కార్యదర్శిని కార్యవర్గం సభ్యులలోనుండి ఎన్నుకోవలసి ఉన్నది.

కార్యవర్గంలో ఒక నామినేటెడ్ సీటు కూడా భాళీగా ఉన్నది. శ్రీ రాజగోపాలన్ స్థానంలో కొత్తకార్యదర్శిని ఏర్పాటుచేసేటప్పుడు కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కామరాజ ఈ భాళీని పూరిస్తారు. (నాఫెన్)

విదేశాలిచ్చిన ఋణాలు బ్రిటన్ చెల్లింపు

జూరిచ్, డిసెంబరు 6 : ఆర్థికరులో జరిగిన నర్వ ఎన్నికల ముందు వెనుక పౌను స్టెర్లింగుకు సహాయంగా యూరోప్, కెనడా సెంట్రల్ బ్యాంకులు యిచ్చిన స్వల్పకాలిక ఋణాలను బ్రిటన్ చెల్లించివేసినట్లు నిన్న ఇక్కడ స్విస్ నేషనల్ బ్యాంకు తెలియజేసింది.

బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ 2150 లక్షల స్విస్ ఫ్రాంకుల (సుమారు 180 లక్షల పౌన్లు స్టెర్లింగు) మొత్తంలోని 1961 సంవత్సరపు ఋణాన్ని స్విట్జర్లాండ్‌కు చెల్లించివేసింది.

శ్రీశైలం - హైదరాబాద్ రోడ్డు

హైదరాబాద్, డిసెంబరు 5 : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీశైలం-హైదరాబాద్‌రోడ్డులకు శ్రీ శైలంపద్ద డిసెంబరు 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శంకుస్థాపన వేయనున్నారు. పాతాళగంగ సమీపములో ప్రారంభోత్సవము చేస్తారు. పాతాళగంగ దగ్గర శ్రీశైలం ప్రాజెక్టు స్థలంనుంచి ముప్పుమూరు సమీపమువరకు 35 మైళ్ళు ప్రాజెక్టు అధికారులు రాస్తావేసారు.

దీనివల్ల హైదరాబాద్‌నుంచి శ్రీశైలం కర్నూలుమీదుగా 270 మైళ్ళు వున్నదూరం 120 మైళ్లకు తగ్గుతుంది. శ్రీశైలం నుంచి కొత్తరస్తా పూర్వాబాద్‌మీదుగా మున్నూరు కలుస్తుంది. మున్నూరునుంచి దిండిమీదుగా హైదరాబాద్ రావచ్చు.

చంద్రప్రకాశ్ నాయుడుకు రజతపతకం

జనరల్ చౌదరిచే బహూకృతి

పూనా, డిశంబర్ 6: భారత్ పదాతిదళాధిపతి జనరల్ జె. N. చౌదరి, పదవీ ఉద్యోగవిరమణ సందర్భంలో జరిగిన వీడ్కోలు సభద్వారా ఆకాడమి పద్ధ 27 వ శిక్షణ బెటాలియన్‌లో సైనికనందనం స్వీకరించారు.

అన్నివంగాల్లోను ప్రత్యుత్తమమైన కేడెట్‌గా నిర్ణయించబడిన కేడెట్ కెప్టెన్ అరుణ్ కుమార్ ఏథక్‌కు స్వర్ణపతకాన్ని విద్యావిషయాల్లోను, సైనిక సంబంధమైన విషయాల్లోను (సథయురూగా నిర్ణయించిన కాడెట్ వ్యాన్టన్ గవర్నర్ పెర్సాట్ చంద్రప్రకాశ్ నాయుడుకు రజతపతకాన్ని జనరల్ చౌదరి బహూకరించారు.

41 వ నౌక జలప్రవేశోత్సవం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 5 : భారత షిప్పింగ్ కార్పొరేషన్‌కుగాను స్థానిక హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించబడిన 41 వ నౌక 'స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్' జలప్రవేశోత్సవం నేడక్కడ నేషనల్ షిప్పింగ్ బోర్డు ఛైర్మన్ శ్రీ రఘునాథ్ సింగ్‌చే జరుపబడినది.

ఇంతవరకు ఈ నౌకాకేంద్రము 37 నౌకలను నిర్మించి వాటి యజమానులనప్పగించేసింది. మరో మూడు నౌకల నిర్మాణము పూర్తి కావస్తున్నది.

ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ హెచ్. సి. రవుత్ మాట్లాడుతూ, ఓడల నిర్మించడమనే అర్డర్లు ఎక్కువగా వున్నవని, అయితే లభ్యమయ్యే విదేశీద్రవ్యము చాలా పరిమితమని అన్నారు. పెట్ బేసిన్ పొదుపర్యాన్ని కల్పించేందుకు, అధునికీకరణ పరికరాలకు గాను రు 5 కోట్లు ఖర్చవుతుందని అంచనావేయబడినదని, రు 400 లక్షల ఖర్చు అంచనా వేయబడిన 'గ్రేవింగ్ డాక్' నిర్మాణం త్వరలో సిద్ధిస్తుందని అయన చెప్పారు.

శ్రీ రఘునాథ్ సింగ్ మాట్లాడుతూ, హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించబడుతున్న నౌకలకుగాను అయ్యే ఖర్చులో 70 శాతంవరకు దిగుమతిచేసుకోబడే నౌకా భాగాలకుగాను యిప్పటికే ఖర్చుచేయబడుతున్నదని విషయము తమకు నిస్సంశయం కల్గించిందన్నారు. సాధ్యమైనంతవరకు ఎక్కువ నౌకా భాగాలను దేశంలోనే తయారుచేసుకోవాలని ఓడల రిపేరీకేంద్రాలు, డ్రైడాక్‌లు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం కూడా వున్నదని అయన చెప్పారు.

భారత షిప్పింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ గోవింద్ సేత్ కూడా మాట్లాడారు.

భారత షిప్పింగ్ కార్పొరేషన్ తాలూకు విస్తరణ కార్యక్రమం క్రింద 20 నౌకలు నిర్మించబడుతున్నవని శ్రీ గోవిందన్ సేత్ చెప్పారు.

అయూబ్ నిరసన: విల్సన్ త్రోసివేత

లండన్, డిసెంబరు 5: భారత్‌కు ఇతోధికంగా సైనికసహాయం చేయడంవల్లు పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తెలిపిన నిరసనను బ్రిటిష్‌ప్రధాని విల్సన్ దాదాపు త్రోసిపుచ్చినట్లేనని దౌత్యవర్గాలవారు తెలిపారు.

శ్రీ విల్సన్ సమాధానం రావల్పిండిలో ఈ వారంలోనే అయూబ్‌కు అందజేయబడింది, అందులో భారత్‌కు ఇతోధిక ఆయుధసహాయం గురించి నిరుటినుంచి ప్రారంభమయిన చర్చల వివరాలు తెలుపబడినవి. వెనుకటి ప్రభుత్వం ఇచ్చివున్న హామీలనుకూడా ఆలేఖలో పేర్కొన్నారు. ఆహామీ ననుసరించి భారత్ ఈ ఆయుధసహాయాన్ని పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా వినియోగించదు.

చవన్ లండన్ సందర్శన సందర్భంలో పాకిస్తాన్ నిరసన తెలిపిన విషయాన్ని ఇచటి పాక్ వర్గాలవారు ధృవపరచారు. అయితే అయూబ్ లేఖాంశాలను ఎవరూ వెల్లడించలేదు.అది చాలా ఘాటుగావేయబడినదని, అనలు ఆయుధసహాయం హెచ్చింపును కోరడంలో భారత్ అర్థంలేనే అయూబ్ అందులో సమాధానపరిచారని తెలిసింది. కాశ్మీరు సరిహద్దులలోకూడా భారత్ తన బలగాన్ని, శక్తిని పెంచుకోవచ్చునని అయన సూచించారట. ముఖ్యంగా నౌకారంగంలో సహాయం కోరడాన్ని గట్టిగా నిరసించినట్లు తాసిందని. విల్సన్ జవాబు మర్యాదగానూ, కృతజ్ఞతంగాను వున్నట్లు దౌత్యవర్గాల వారన్నారు.

చౌక రసాయనిక ఎరువు

బెంగుళూరు, డిశంబర్ 5 : చౌక అయిన, మనదేశంలోని భూములకు అత్యుత్తమంగా తగిన రసాయనిక ఎరువును డా॥ ఎస్.జయరామ్ తమ రసాయనిక పరిశోధనల ఫలితంగా కనుగొన్నారు. ఆ ఎరువు కార్బన్ డయాక్సైడ్, మెగ్నీషియం ఫాస్ఫేట్ ల మిశ్రమము. (స్వ. వి).

గోదావరి డెలాలో ముంగారి పంట

హైదరాబాదు, డిసెంబర్ 6: నాలుగు జిల్లాల వరదల రెండవపంటకు నీరు వస్తుండటంతోపాటు ప్రభుత్వం గోదావరిడెల్టా ఎడియంలో ఈ క్రింది సన్నాహాలు కూడ చేసింది :

ఈ క్రింది పరిస్థితులకు లోబడి గోదావరి డెల్టాలో ముంగారి రెండవపైరుకు అనుమతించాలని నిర్ణయించబడింది.

రెండవ పైరుకు అనుమతించిన జిల్లాలోని ఇజారాలలో 75% తడులుగా వెంటనే ఉద్యులు సాగిస్తామని హామీఇస్తే 'కోడ్ డు' కొన్ని నిర్ణీత 'ఓపెన్' ఛానెల్సు క్రింద నీరు వదులుతారు.

అయితే వారు ఈ షరతులకు లోబడి వుండాలి :

(1) జనవరి 15 లోపల ఊడ్పులు సమాప్తం చేయాలి.

(2) జనవరి 15 తరువాత ఊడ్పులు జరిగితే అక్రమ ఇరిగేషన్‌గా పరిగణించి గరిష్ఠ అపరాధము విధిస్తారు.

(3) మార్చి 15 తరువాత నీరు తీసుకొనుటకు వీలులేదు.

(4) మార్చి 15 తరువాత నీరును విస్తియోగిస్తే అక్రమంగాఎంచి గరిష్ఠఅపరాధము విధిస్తారు.

(5) ఓపెన్ ఛానెల్ క్రింద ఈ సారి రెండుపైరు వంతుసడి ప్రాంతములో ఆచరణకుక్రింద సాగును అనుమతించరు.

(1) గోదావరి నదీ మడెల్టాలో 15000, (2) గోదావరి సెంట్రల్ డెల్టాలో 968 యకరాలు (3) గోదావరి ఈస్టర్న్ డెల్టాలో 2,133 యకరాల్లో ముంగారి రెండవపైరుకు అనుమతించారు.

స్థిరీకరణ పథకముక్రింద మామూలుగా రెండవపైరు ప్రాంతాలు గాక వరదవలన సంభవించిన నష్టమును భర్తీచేయడాని అదనముగా గోదావరి వెస్ట్రన్ డెల్టాలో 20 వేల యకరాలు ; ఈస్టర్న్ డెల్టాలో 3 వేల యకరాలు, సెంట్రల్ డెల్టాలో 2 వేల యకరాల్లో రెండవ పైరుకు అనుమతిస్తారు. ఇందు నిమిత్తము, ముంగారి రెండవపైరు దరఖాస్తుల పరిశీలనకు డిసెంబర్ 12 వ తేదీ శ్వరంలో మామరంపెండింగ్ ఇంజినీర్ ఒక సమావేశమును ఏర్పాటు చేశారు. తూర్పు గోదావరి పశ్చిమగోదావరి కలెక్టర్లతో సంప్రదించి ప్రతిపాదనలను నిరరము చేస్తారు.

శ్రీ చేక్ చంద్ ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు వార్త

బార్బిడోస్ ((బిటిష్‌గయానా).డిశం 6 : నిన్న ఒక విమాన ప్రమాదంలో గాయపడిన భారతదేశానికి చెందిన న్యాయమూర్తి శ్రీ చేక్ చంద్ ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు తెలియవచ్చింది.

బ్రిటిష్‌గయానా ఎన్నికలకు కాపువ్వెళ్లు పర్యవేక్షకులుగా నియమించబడిన శ్రీ చేక్ చంద్, మాల్టా ప్రతినిధి డా. సి. సి. గేలియాకు మెకెంజీ బాక్సైట్ ప్రాంతంనుంచి మొన్న మధ్యాహ్నం బార్బిడోస్‌కు తిరిగివస్తూఉండగా వారి విమానం కూలిపోయింది.

చేదకుడు జాన్‌విల్సన్ యింకా ఆస్పత్రిలోనే ఉన్నారు. డా. గేలియాకు చికిత్సచేస్తే గజరాత్రి పంపివేశారు.

భావే ఆరోగ్యం: డాక్టరు చరియన్ పరీక్ష

వార్ధా, డిసెంబరు 6 : మహారాష్ట్ర గవర్నరు డాక్టర్ వి. పి. చరియన్ నేడు చెవికి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆచార్య భావేను పరీక్షించారు. ఆ పిదప విలేఖరులతో మాట్లాడుతూ మద్రాస్ వైద్యుడు శ్రీ సత్యనారాయణ సూచించిన చికిత్సకు తమ ఆమోదము తెలుపుతున్నామన్నారు. ఆచార్య భావే పరిస్థితి కొంచెం మెరుగు అవుతోందని చెప్పారు.

అచ్యుతమీనన్

త్రిచూరు, డిశం 6: కమ్యూనిస్టుపార్టీ (మితవాదులు) లాలూకు కేరళరాష్ట్ర పరిషదు యొక్క ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. అచ్యుతమీనన్ నేడు తిరిగి ఎన్నికైనారు.

బొంబాయిలో పార్టీ సభ జరిగిన తర్వాత మాత్రమే కార్యవర్గం, సెక్రటరియేట్, ఇతర కార్యనిర్వాహకులు ఎన్నుకోబడతారని పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

హిందీ బోధనాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం సూచనలు

ఖర్చు భరించడానికి కేంద్రం సంసిద్ధత

హైదరాబాద్, డిశం. 6: హిందీ బోధనాభివృద్ధికి అయ్యే ఖర్చును తాము భరిస్తామని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

నిన్న శాసన పరిషత్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించి తత్సంబంధముగా కొన్ని ప్రతిపాదనలను భారత ప్రభుత్వానికి అందజేసినట్లు తెలియజేశారు.

వెల్లూరు ప్రభుత్వ ట్రయినింగ్ కళాశాలలో సీనియర్ హిందీ పండితుల శిక్షణా తరగతి ప్రారంభము, హిందీ మిడిల్ ప్రాథమిక పాఠశాలల్లో రెండవగ్రేడ్ హిందీ పండితుల నియామకము, సెకండరీ పాఠశాలల్లో రెండవగ్రేడు హిందీపండితుల ఉద్యోగాలను గ్రేడు ఒకటిగా మార్చడము, విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో అదనపు విభాగము ఏర్పాట్లు ఈప్రతిపాదనలలో వున్నవని ముఖ్యమంత్రిచెప్పారు. అరవపాఠశాలలకు హిందీ బోధించే ప్రతిపాఠశాలలో గ్రేడ్‌పండితులువుండవలసి కూడా ఈ ప్రతిపాదనలలో ఒకటిగా వున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీ కూర్మారావుకు ప్రశ్నకు సమాధానముగా హిందీపండితుల జీతాలను యల్, టిలలో సమానముచేయుటకు అయ్యే అదనపు ఖర్చును గ్రాంటుగా ఇస్తారని కేంద్రము అంగీకరించినదేది యదార్థముగాదని, హిందీ పండితులతోపాటు భాషాపండితులకు ఉన్నత తరగతులకు బోధించేవారి జీతాలను బి. ఇ. డి. అసిస్టెంట్లు స్థాయికి తెస్తినట్లుకూడా ముఖ్యమంత్రి తెప్పారు.

ధాన్యం వ్యాపారులకు వృత్తి పోవడమంటూ ఉండదు

ఆహారధాన్యాల వ్యాపార సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. పాయ్ వివరణ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిశంబర్ 6 : వ్యాపారులకు సరుకుమాత్రం లాభాలను ఆహారధాన్యాల వ్యాపారసంస్థ క్రమబద్ధం చేస్తుంది. ఆహారధాన్యాల సేకరణ మరవట్టడం నిజానికి విషయాలలో వ్యాపారులు సేవ అవసరం. గనుక ఆహారధాన్యాల వ్యాపారసంస్థ ఏర్పాటువల్ల వ్యాపారులకు వృత్తి పోతుందనే సమస్యేలేదు. అని ఆహారధాన్యాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన శ్రీ టి. ఎ. పాయ్ చెప్పారు.

మైసూరు వాణిజ్య మండలివారు నిన్న జరుగు సమర్పించిన విజ్ఞప్తిపత్రానికి సమాధానమిస్తూ ఆయన యింకా ఇలా అన్నారు :

"పెద్ద లాభాల నాశించే వ్యాపారులు తమవృత్తిని మార్చుకోవలసి వస్తుంది. నా పర్యటనలో వ్యాపారులు ఒకరిమీద ఒకరు అరోపించుకోవడం గమనించాను. గనుక, ఆహారధాన్యాలను సేకరించేందుకు, నిల్వచేసి పంపిణీచేసే పనికి పోటీపడే ఏజెన్సీలు ప్రభుత్వానికుంటాయి. గనుక ఆహారధాన్యాల కార్పొరేషన్‌కు అండగా నిలవవలసిందిగా వ్యాపారులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

ఆహారధాన్యాలను నిల్వచేసేందుకు వ్యాపారులకు ప్రభుత్వము పెట్టుబడి ధనమిచ్చి సహాయంచేస్తుంది.

1965 జనవరి 1 వ తేదీన ఆహారధాన్యాల కార్పొరేషన్ స్థాపించబడిన తరువాత ఆహారధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీల విషయంలో ప్రైవేటు రంగము తన పాత్రను నిర్వహిస్తూనే వుంటుంది.

నా క్రింది అధికారులు తమ పాత్రను సక్రమంగా నిర్వహించనపోతే, ముఖ్యమైన లాభకార్యకలాపానికి ప్రభుత్వము వ్యాపారులను వినియోగించుకుంటుంది.

స్వాతంత్ర్యము వచ్చినప్పటినుండి 1963 వరకు ఆహారధాన్యాల దిగుమతి తగ్గుతూ రు 2260 కోట్లు ఖర్చు చేయడమైనది. ఆహారధాన్యాలకోసం విదేశాలపై ఆధారపడటము, ఆహారధాన్యాల దిగుమతికై విదేశీద్రవ్యాన్ని ఖర్చు చేయడము పోవాలి.

ఆహారోత్పత్తిని, ముఖ్యంగా పప్పుల ఉత్పత్తిని పెంచాలి. ఇందుకు సాంద్ర వ్యవసాయమవసరం. దబ్బు పైర్లకంటే వరి మొదలైన ఆహారధాన్యాల పైర్లకు ప్రాధాన్యమివ్వాలి. ఈ విధమైన విధానాన్నే ఆహారధాన్యాల కార్పొరేషన్ అనుసరిస్తుంది."

పి. టి. ఐ. విలేకరి ఇలా వ్రాస్తున్నారు: ఆహారధాన్యాల సేకరణ, నిల్వ చేయడం, పంపిణీ విషయాలలో ఆహారధాన్యాల కార్పొరేషన్ మామూలు వాణిజ్య వర్గాల వారి అనుభవాన్ని శక్తి స్తోమతలను వినియోగించుకుంటుందని శ్రీ టి.ఎ. పాయ్ హామీ యిచ్చారు. ఆహారధాన్యాల కార్పొరేషన్ మామూలు వాణిజ్య వర్గాల వారికి పోటీ సంస్థ కాదన్నారు. వాణిజ్యంలో ఒక విధమైన క్రమశిక్షణను తీసుకవచ్చే ఉద్దేశముతో ఆహారధాన్యాలకార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడము జరుగుతున్నదన్నారు. ఆహారం విషయంలో దేశాన్ని స్వయం సమృద్ధం చేయడం కష్టమైన పనేమీకాదని తమ అభిప్రాయమన్నారు. ఆహార ధాన్యాల శాస్త్రీయ పద్ధతులలో నిల్వచేయబడేట్లు మాసి, తద్వారా ఎక్కువగా ధాన్యాలు వ్యర్థం కాకుండా చూచేందుకు కార్పొరేషన్ ప్రయత్నిస్తుందని, ఉదారంగా బుణాలు యివ్వటం ద్వారా ధాన్యాల నిల్వవసతులను పెంచేందుకు ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు. "జనవరి 1 వ తేదీన ఆహార ధాన్యాల కార్పొరేషన్ స్థాపించబడిన వెంటనే, ముందు దక్షిణాది నాలుగు రాష్ట్రాలలో దాని 'బ్రాంచీ'లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తాను. ఉత్పత్తిదారులు, వ్యాపారులు, వాడకందారులతో కార్పొరేషన్ సంబంధము నెట్టుకునేందుకు వీలుగా ప్రతి జిల్లా కేంద్రములోనూ ఏదో ఒక విధమైన ఏర్పాటును చేస్తాను.

ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ బాధ్యతను కార్పొరేషన్ చేబట్టేంతవరకు ఆ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహిస్తూ వుంటాయి. రాష్ట్రస్థాయిలో జరిగే వ్యాపారముకూడా కార్పొరేషన్ క్రిందకు వస్తుంది. ప్రతిరాష్ట్రములోను ప్రస్తుతము పని చేస్తున్న ఆహారశాఖలనుకూడా కార్పొరేషన్ పుచుకుంటుంది. కార్పొరేషన్ సమర్థవంతంగా పనిచేసేందుకు ఆహారశాఖల సేవలను సాంద్రతము జరుగుతుంది

అవసరాలను తీర్చేందుకు ఆయా రాష్ట్రాలలోనే తగినంతగా ఆహారధాన్యాలను నిల్వచేసేందుకు వీలుగా, ప్రతి రాష్ట్రానికీ ఆహారధాన్యాల అవసరమెంతో కార్పొరేషన్ లెక్కలు వేయారువేసి తెలుస్తుంది.

ఆహారధాన్యాలకు సంబంధించిన సాంద్ర వ్యవసాయము సాగించే నిమిత్తము 30 వేల ఎకరాల భూమిలో ఒక వ్యవసాయ క్షేత్రాన్ని ప్రారంభించవలసిందిగా మైసూరు ప్రభుత్వానికి సలహాచెప్పాను. రైచూర్ జిల్లాలో ఒకా వ్యవసాయ క్షేత్రాన్ని ప్రారంభించనున్నని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప భావించారు. అధికోత్పత్తికి అనుసరించదగు పద్ధతుల విషయంలో వ్యవసాయదారులకు ఆదర్శప్రాయంగా యిలాంటి వ్యవసాయక్షేత్రాలు ప్రతిరాష్ట్రంలో ఒకటి ఏర్పాటు చేయబడేట్లు చూస్తాను.

భూవినియోగ పరిమితమైనప్పటికీ జపాన్ లాంటి దేశము ఆహార కొరతను దాదాపు ఎండ్లనుండి పరిష్కరించుకున్నది. కొద్దిసంవత్సరాలక్రితం జపాన్‌లో ఆహారకొరత 40% నుండేశంలో చాలా స్వల్పము. ఈ కొరతను నులువుగా తీర్చుకోవచ్చును."

వారంగల్, డిశంబర్ 6 : ఈ వెనంగిలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వేసాలో పర్యటించనున్నారని రూఢిగా తెలియవస్తున్నది.

వేసాలరాజా శ్రీ మహేంద్ర ప్రధాని శాస్త్రికి ఆహ్వానం పంపించారు. శ్రీ శాస్త్రి ఆ ఆహ్వానాన్ని అంగీకరించారు.

ఆహారసమస్య: ప్రభుత్వ వైఫల్యం

పరిషత్‌లో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 6: నిన్న సాయంత్రం, శాసనపరిషత్‌లో ఆహారసమస్య చర్చకు వచ్చినప్పుడు ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వమును నాలుగు గంటలసేపు తీవ్రంగా విమర్శించారు. ఆహారసమస్యను సరిగా పరిష్కరించలేదని, ప్రజలలో అసంతృప్తి ఎక్కువ అయిందని అన్నారు.

పరిస్థితులు ఇల్లాగే వుంటే శేరలలో ఏర్పడిన పరిస్థితి ఆంధ్రలోగూడా రావచ్చని శ్రీ మక్దూం మొహియుద్దీన్ చెప్పారు.

ఆహారపరిస్థితిపై చర్చను ప్రారంభిస్తూ ఇటీవల ఏర్పడిన పరిస్థితి రెండవ ప్రపంచ యుద్ధకాలంలోగూడా కూడలేదని చర్చను ప్రారంభిస్తూ శ్రీ మక్దూం మొహియుద్దీన్ చెప్పారు.

"ఆహారధాన్యాలకొరత ఎక్కువ అయింది. ధరలు పెరిగాయి. ప్రజలలో ఆందోళన ప్రారంభమైంది. లాటీఛార్జీలు పోలీసుకాల్పులు వరకు వచ్చింది. మిగులురాష్ట్రం కొరత రాష్ట్రంగా మారింది. ప్రభుత్వము వాడకము దార్లను దొంగవ్యాపారస్తుల దాడిణ్యానికి వదిలేసింది. ఆహారసమస్యా పరిష్కారమునకు భూమిసంస్కరణలు వెంటనే అమలుజరగాలి. అధికోత్పత్తిని సాధించడానికి వ్యవసాయదార్లకు సౌకర్యాలు కలుగచేయాలి. ప్రభుత్వము ఆహార వ్యాపారాన్ని చేపట్టాలి. జీవనమూల్యాన్ని అదుపులో వుంచాలి." అని శ్రీ మక్దూం చెప్పారు.

శ్రీ కవికరాజు (ఆయిదేవిని అభివృద్ధి చేయడానికి సమగ్రమైన పథకము వుండాలని అన్నారు.

శ్రీ యన్. రామచంద్రయ్య ఆహారధాన్యాల వ్యాపారమును ప్రభుత్వము చేయాలని అన్నారు.

శ్రీ కె. కోటిరెడ్డి (మాజీమంత్రి) ప్రజల ఆహారం అలవాట్లు మారకపోతే పరిస్థితి యథాపూర్వముగానే వుంటుందని చెప్పారు.

శ్రీ పైసి. రంగారెడ్డి పైసర్ఖరేగేసన్‌కు ప్రాధాన్యమివ్వాలని అన్నారు.

శ్రీ టి. అతుర్ రహమాన్ ఆహారకొరత, సన్నులభారంవల్ల ప్రజలలో అసంతృప్తి అధిమౌతోందని చెప్పారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి రాష్ట్రంలో ఆహారధాన్యాలు వున్నాయనీ అయితే పిలకలిగించినందున కొరత ఏర్పడిందన్నారు. వంటపర్వ (వణాళికలవల్ల ఉత్పత్తి అధికము జరిగేటనము పిరపాటని ఆయన చెప్పారు.

శ్రీ సదాశివం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన న్యాయమైన ధరలను రైతులు అనుసరించడము లేదని చెప్పారు.

శ్రీ సోమయాజులు విశాఖపట్నం జిల్లాలో బంగారుతీగెలుతప్ప మిగతాధాన్యాలు దొరకడం లేదనీ, అని మనుష్యులు తింటూనికి గనికి రాకుండా వున్నారని చెప్పారు.

శ్రీయుతులు ఎ. సీతారామరెడ్డి, రామలింగరాజు, తదితరులు చర్చలో పాల్గొన్నారు.

బొంబాయి డిటెన్యూల విడుదలకు ఉత్తర్వు

బొంబాయి, డిశం 6: పోస్ట్ పర్యటనలో యుకారిస్టు కాంగ్రెసు సందర్భంలో రక్షణ నిబంధనలక్రింద విశాల బొంబాయిలో అరెస్టు చేసిన 26 మందిని విడుదల చేయవలసిందిగా సుప్రీంకోర్టు ప్రభుత్వం నేడు ఉత్తర్వులిచ్చింది.

అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ డి.పి. దేశాయ్ ఈ ఉత్తర్వు జారీచేశారు.

ఈ డిటెన్యూలను రేపు విడుదల చేస్తారని కుంటున్నారు.

గృహనిర్మాణనిధులఖర్చు: రాష్ట్రప్రభుత్వాలమాంద్యం

—ముఖ్యమంత్రులకు శ్రీ ఖన్నా లేఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 5: రాష్ట్రప్రభుత్వాలకు కేటాయింపబడిన గృహనిర్మాణ నిధులు వినియోగింపబడకుండా ఉండటాన్నందుకు కేంద్రనర్క్సు, గృహనిర్మాణ శాఖలమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా రాష్ట్రముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసినట్టు తెలుస్తున్నది.

తృతీయప్రణాళికావ్యవధికి కేటాయింపబడిన రు 79 కోట్లలో రాష్ట్రప్రభుత్వాలు ప్రణాళిక మొదటి మూడుసంవత్సరాలలో రు 27 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టినట్టు తెలుస్తున్నది. 1964—65 సంవత్సరానికి గృహనిర్మాణాలకు కేటాయింపబడిన మొత్తం రు10 కోట్లు. రాష్ట్రాలు మొత్తమంతటినీ ఖర్చుచేసినప్పటికీ మొత్తం కేటాయింపులో 50 శాతంకన్నా తక్కువమాత్రమే ఖర్చు పెట్టినట్టు అవుతుంది.

ప్రస్తుత అంచనాల ననుసరించి ఈప్రణాళిక ఆఖరుసంవత్సరంలో గృహనిర్మాణ కార్యక్రమాలకు రాష్ట్రప్రభుత్వాలకు లభ్యమయ్యే నిధులు రు 42 కోట్లు అని తెలుస్తున్నది. ఈ మొత్తం రాష్ట్రాలు మొదటి మూడు సంవత్సరాలలో ఖర్చుపెట్టిన మొత్తానికి దాదాపు రెట్టింపు. ఈ లెక్కన పని జరిగితే ప్రస్తుత ప్రణాళికాంతానికి గృహనిర్మాణానికి కేటాయింపబడిన సొమ్ములో తగు మొత్తం ఖర్చుకాకుండా ఉండిపోతుందని భావిస్తున్నారు.

"వ్యవసాయదారులకు అదనపు ఆదాయం కలిగించేందుకు గృహనిర్మాణ కార్యక్రమాలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో ఆలస్యం జరగకుండా చూడవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు నా విజ్ఞప్తి. ఈ విషయంలో ఆలస్యం జరగకుండా చూడవలసిన బాధ్యత మీదే. ఈ పని

విశాఖపట్నంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన జరగదు

కేంద్రప్రతినిధి స్పష్టీకరణ: ఆందోళన వైఖరికి నిరసన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిశం 6: 4-వ ప్రణాళికాకాలంలో విశాఖపట్నంవద్ద ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపించబడజాలదని కేంద్ర మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు స్పష్టపరచారు.

5-వ ప్రణాళికాకాలంలోనైనా విశాఖపట్నం దగ్గర ఉక్కు కర్మాగారం స్థాపించాలంటే, ఆంధ్రప్రదేశ్ అందుకు యిప్పటినుండే సర్వసన్నాహాలు చేయాలని, విశాఖపట్నానికి నీరు తీసుకవచ్చేందుకు గోదావరి కాల్వ త్రవ్వకం ప్రారంభించవలసి వుంటుందని కేంద్ర ఉక్కుమంత్రి చెప్పివున్నారు.

విశాఖపట్నంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన కోసం అనుసరించబడుతున్న ఆందోళనాత్మకమైన వైఖరిని విన్నిన్నూ, నీరు, విద్యుచ్ఛక్తి సప్లయ్ చేస్తామనే హామీలు యివ్వడం మినహా, ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన కవసరమైన ప్రాథమికావసరాల విషయమై ఆంధ్రప్రదేశ్ అంతగా పట్టించుకోవడంలేదని కేంద్ర మంత్రిత్వశాఖ ప్రతినిధి అన్నారు. ముఖ్యంగా 'అర్హత' ప్రాతిపదికపై ఉక్కుకర్మాగార స్థాపనకు స్థలము ఎన్నుకోబడుతుందని, ఆ దృష్ట్యానే ఆంధ్రప్రదేశ్ కోర్కెను చూడాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోపాలవల్ల విశాఖపట్నం దగ్గర ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించాలన్న కోర్కె ఫలించకుండా పోతుందని ఆ ప్రతినిధి చెప్పారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉక్కుమంత్రిగా వుండినప్పుడు దక్షిణాదిన ఉక్కుపరిశ్రమ వికేంద్రీకరించడానికి ఆలోచన జరిగింది. దక్షిణాదిన తూర్పు ప్రాంతంలో 1, పశ్చిమ ప్రాంతంలో ఒకటి, దక్షిణప్రాంతంలో ఒకటి చొప్పున ఉక్కు ఫ్యాక్టరీలు స్థాపించాలనుకున్నారు. విశాఖపట్నం—బైలదిల్ల; సేలం — వెలిశ; హోస్పేట్ — గోవా ప్రాంతాలలో; పబ్లిక్ రంగంలో ఉక్కు ఫ్యాక్టరీలు నెలకొల్పాలని భావించేడమైనది. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు పెట్టుబడిపెట్టేది ఒక ప్రైవేట్ కన్సార్టియం.

మార్కెట్ ప్రాంతాలకు దూరంలేకుండా, ఉక్కుపరిశ్రమ వికేంద్రీకరణను సీ ఫా ర్చు చేస్తూ ప్రపంచబ్యాంక్ తాలూకు సంఘం భారత ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు గోవా — హోస్పేట ప్రాంతము తగివున్నదనే అభిప్రాయమును ఆ సంఘమువారు నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. భారత్ సప్లయిచేసే ఉక్కులో 5 వ భాగము ఉక్కును వినియోగించుకుంటున్న బొంబాయి ప్రాంతానికి ప్రయోజనకరంగా ఉక్కుఫ్యాక్టరీని గోవాప్రాంతంలో స్థాపించడం వాంఛనీయమనికూడా వారు నివేదికలో పేర్కొన్నారు.

విశాఖపట్నం—బైలదిల్ల ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమయ్యే ప్రత్యేకపు నున్నపు రాళ్ళు గనులు లభించినంతగావున్నవని బుజువు చేయబడలేదు. ఉక్కున ఖర్చుతో 'కోకింగ్' బొగ్గు లభ్యమవుతుందా? లేక ఆస్ట్రేలియా నుండి 'కోకింగ్' బొగ్గు తెప్పించుకోవలసి వుంటుందా? అన్న విషయంలోకూడా ఏదీ ఇదమిత్థంగా తేల్చబడలేదు. కృష్ణాజిల్లా జగ్గయ్యపేటనుండి తక్కువ ఖర్చుతో నున్నపురాళ్ళు తెచ్చుకోవచ్చన్న విషయం కూడా నిర్ధారణగా చెప్పబడలేదట.

ఉక్కుఫ్యాక్టరీస్థాపనకు పెట్టుబడిపెట్టే కన్సార్టియంవారు 'దని అండ్ కంపెనీ' నివేదికకంటే, 'డస్టూర్ అండ్ కంపెనీ' నివేదికకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారనికూడ తెలిసింది.

రాజకీయమైన తొందరలు, ఇబ్బందులు రాకుండా చూచుకునే నిమిత్తము మరొక ఉక్కుఫ్యాక్టరీస్థాపనకు కేంద్ర ఉక్కుశాఖ సేలం—వెలిశ ప్రాంతాన్ని ఎంచుకోవచ్చనికూడా తెలుస్తున్నది. అక్కడ నెలకొల్పబోయే ఫ్యాక్టరీకి జపాన్ సహాయం విషయమై చర్చలు ప్రారంభమైనట్లుకూడా తెలుస్తున్నది.

చైనాకు మలావీ పరిగణన

డా॥ బండా సూచన

లండన్, డిశంబర్ 6: చైనాకు సమితిలో స్థానం వుండాలని, మలావీ చైనాను గుర్తించడానికి నిశ్చయించుకొన్నదని మలావీ ప్రధాని డా. హేస్టింగ్స్‌బండా నేడు ఇచ్చట తెలియజేశారు.

గేదెల బలి

అణుయుద్ధ నివారణకు నేపాల్ తలపెట్టిన చర్య

న్యూఢిల్లీ, డిశంబరు 5: 'యుద్ధదేవత'ను శాంతపరచటానికి నేపాల్‌కు చెందిన ఉన్నత హిందూ పురోహితులు డిశంబరు 10 వ తేదీన పశ్చిమనేపాల్‌లో ఒక ప్రాచీన దేవాలయంవద్ద లాంఛనపూర్వకంగా 5,000 నీటి గేదెలను బలియిస్తారు.

బలిదానం జరిగిన అనంతరం ఆ గేదెల మాంసాన్ని నేపాల్‌లోని పేదవారికి పంచిపెడతారు.

చైనీయులు అణుబాంబులు ప్రేల్చినప్పటి నుండి, చైనీయులు టిబెట్‌తో సరిహద్దు కలిగి ఉన్న నేపాలీయులు అణుయుద్ధ ప్రమాదాన్ని గూర్చి ఆందోళన పడుతున్నారని న్యూఢిల్లీకి వచ్చినవార్తలు తెల్పుతున్నాయి.

ఈ బలిదానంయొక్క లక్ష్యం హాంగ్‌కాంగ్, మలేసియాలో బ్రిటిష్ సైన్యాలలో పని చేస్తున్న వేలాదిమంది గూర్కా సైనికులను అణుయుద్ధంనుండి 'రక్షించటం' అని తెలుస్తున్నది. గూర్కాలు భారతసైన్యంలో కూడా పనిచేస్తున్నారు.

నేపాల్‌రాజు ఈ క్రతువుకు 100 గేదెలను దానమిచ్చారు.

మతసంబంధమైన ఈ కార్యాలలో నుమారు 50,000 మంది నేపాలీయులు పాల్గొంటారు. (నాఫెన్)

రవీంద్రభారతి బిరుదప్రదానాలు

కలకత్తా, డిసెంబర్ 5: శాస్త్రీయ సంగీతంలో ప్రముఖ విద్వాంసుడు పండిత ఓంకారనాథ్ ఠాకూర్‌కు ప్రముఖ భారతీయ నాట్యకళాకోవిదురాలు శ్రీమతి టి. బాలసరస్వతికి రవీంద్రభారతి విశ్వవిద్యాలయం, నేడు గౌరవ డాక్టరేట్ బిరుదులను బహూకరించి సన్మానించింది.

పశ్చిమబెంగాల్ గవర్నరు, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ విఐపి పద్మజానాయుడు, ప్రత్యేక పట్టప్రదానోత్సవంలో యీ బిరుదులు బహూకరించారు.

ఖట్మాండులో భూటాన్ మాజీ ఉద్యోగులు

ఖట్మాండు, డిశంబరు 6: భూటాన్ నుంచి పారిపోయివచ్చిన బ్రిగేడియర్ తాంఫి, ఇంకో నల్గురు ఉద్యోగులు నేడు ఖట్మాండు చేరుకున్నారు. తాము ఇట్లా వచ్చినట్లు వారు ఖట్మాండులోయ కమిషనర్‌కు తెలియజేశారు. వీరివిగూర్చిన ఇతర వివరాలేమి తెలియరాలేదు కాని, వీరు స్థానిక అధికారులనశం అయినారని, వారు వారిని నిర్బంధంలో వుంచుతారని అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

వీరు ఇట్లా ఇక్కడకు వచ్చినట్లు నేపాల్ అధికారులు భారత్‌కు తెలియజేశారని, భారత దేశం ఏమి సలహాఇస్తుందోనని నిరీక్షిస్తున్నారనిగూడా తెలియవస్తున్నది.

యువజన కాంగ్రెసు మహాసభలు

పాటియాలా, డిసెంబరు 6: అ. భా. యువజన కాంగ్రెసు ఆరవ మహాసభలు ఈ వేళాఖరుకు ఇక్కడ జరుగుతాయి. ప్రదేశ్ యువజన కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ బ్రిజ్‌లాల్ గోయిల్ ఈ విషయం ప్రకటించారు. దేశం మొత్తంనుంచి 3 వేలమంది ప్రతినిధులు పాల్గొంటారు. 4 రోజులు జరుగుతుంది. శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేస్తారు.

విశ్వవిద్యాలయాలకు ఉత్తమ ఉపాధ్యక్షులు

అవసరమని చాగ్లా ఉద్ఘాటన

లక్నో, డిశంబరు 5: విద్యాప్రమాణం చాలా వరకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి విశ్వవిద్యాలయాలకు మంచి ఉపాధ్యక్షులను నియమించటం అవసరమని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న ఇక్కడ నొక్కివక్కాణించారు.

పత్రికాగోష్ఠి నడుపుతూ ఆయన ఉపాధ్యక్షుల నియామకంలో దేశమంతటా ఒకేవిధమైన పద్ధతిని రూపొందించి అనుసరించటం మంచిదని చూచించారు.

విశ్వవిద్యాలయసిద్ధ రాష్ట్రానికి సంబంధించిన విషయమని, ఒకేవిధమైన విద్యాస్వరూపాన్ని అనుసరించేట్లు రాష్ట్రాలకు నచ్చచెప్పగల్గితే అది చాల గొప్పవిషయమని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ విరాళాలసంఘం నివేదికకోసం ఎదురు చూస్తున్నామని, రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలనుకూడా కోరామని ఆయన తెలియచేశారు.

ఉత్తరప్రదేశ్ విద్యారంగంలో బాగా వెనుకబడిఉన్న విషయాన్నిగూర్చి ప్రస్తావించి ఆయన యు. పి. ని ప్రత్యేకంగా చూసేసమస్యను కేంద్ర ఆర్థికమంత్రితో పరిశీలించటానికి రాష్ట్రప్రభుత్వానికి వాగ్దానమిచ్చామని చెప్పారు.

ప్రణాళికలో విద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాలని శ్రీ చాగ్లా సూచించారు.

ఈ రోజుల్లో ఏ ఉపాధ్యాయునికి నెలకు రు100లకన్నా తక్కువజీతం ఉండరాదన్నారు.

ప్రయివేటు విద్యాసంస్థలపై గట్టిఅదుపును ఉంచటానికి ఉద్దేశిస్తున్న సమూనా బిల్లును తాము త్వరలో రాష్ట్రాలకు పంపనున్నామని, ఈ బిల్లు త్వరలో పార్లమెంటుకు కూడా సమర్పించబడుతుందనిఆయన తెల్పారు.

బాగా ప్రాథమికదశనుండి శాస్త్ర పాఠ్యాంశాలను పేర్చటం అవసరమని ఇటీవల భారత్‌ను సందర్శించిన విదేశీ నిపుణులు సూచించారని ఆయన చెప్పారు.

అఖిలభారతి విద్యాసర్వీసు ఏర్పాటుకు కేంద్రం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలనుకుంటున్నది. గీనికి ఒక్కరాష్ట్రం మినహా అన్నిరాష్ట్రాలు అంగీకరించాయి. ఈ ఒక్క రాష్ట్రంకూడా అంగీకారాన్ని తెల్పగలదని ఆశిస్తున్నామని శ్రీ చాగ్లా అన్నారు.

ప్రయోగశాలలకు హితవు

జాతీయ ప్రయోగశాలలు భారతదేశీ ద్రవ్యాన్ని భద్రపరిచే మార్గాలను శోధించి, దేశాన్ని స్వయం—ఆధారక దేశంగా తయారు చేసేటటువంటి పరిశోధనాక్షేత్రానికి మొట్టమొదటి ప్రాధాన్యతనివ్వాలని శ్రీ చాగ్లా నేడిక్కడ జాతీయ ప్రయోగశాలల డైరక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ సూచించారు.

ఈ నెల మూడురోజులు జరుగుతుంది. శాస్త్రీ, పారిశ్రామిక పరిశోధనాసంఘం

శిశు ఆహారోత్పత్తికి గేదె పాలు

పరిశోధనాసంస్థ కృషిఫలితం

న్యూఢిల్లీ, డిశంబరు 5: శిశుఆహారోత్పత్తికి గేదెపాలు పనికొస్తాయని ఇప్పుడు నిర్ధారణ చేయబడింది. తత్ఫలితంగా భారత్‌లో శిశుఆహారకొఱత సమస్యకు పరిష్కారమార్గం లభించింది.

శిశుఆహారాన్ని దేశంలో తయారుచేసుకునే పద్ధతిని కనిపెట్టినందువల్ల ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలోని శిశు ఆహారోత్పత్తి పెరిగింది.

ఈ పద్ధతిని మైసూరులోని కేంద్రఆహార సాంకేతిక పరిశోధనాసంస్థ కనిపెట్టింది. దానిని కైరాజిల్లా సహకార పాలఉత్పత్తిదార్ల సమాఖ్య, ఆనంద్ (గుజరాత్), శిశు ఆహారాన్ని పారిశ్రామికంగా ఉత్పత్తి చేయటానికి వినియోగిస్తున్నది.

ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఉత్పత్తి 1.800 టన్నులు. ఖరీదు రు. 1,30,00,000 ఉంటుంది.

ఈ పద్ధతివల్ల భారత్ పాలసంబంధమైన శిశుఆహారాన్ని దిగుమతిచేసుకోవటం కూడా తగ్గింది. ఈ దిగుమతులు 1959 లో 2,800 టన్నులు ఉండగా 1963-64లో 99 టన్నులు మాత్రమే.

శిశుఆహారోత్పత్తికి గేదెపాలను ఉపయోగించటం సాధ్యంకాదని భావించిన ఉత్పత్తిదార్లు సైతం నేడు గేదెపాలను ఉపయోగించటం ప్రారంభించారు.

ఆహారపరిశోధనాసంస్థ ఆవుపాలతోతయారు చేసే శిశుఆహారం ఎంత తేలికగా అరుగుతుందో అంత తేలికగా అరిగే శిశుఆహారాన్ని ఉత్పత్తి చేయటానికి ఏలుగా గేదెపాల స్వభావాన్ని మార్చటానికి విస్తృతమైన పరిశోధన జరిపింది. తత్ఫలితంగా కొత్తపద్ధతి రూపొందించబడింది.

గేదెపాలు తేలికగా అరగవని, పిల్లలకు పనికిరావని భావిస్తూ వచ్చినందున ఇంతవరకు శిశుఆహారోత్పత్తికి గేదెపాలను వాడుకచేసే విషయాన్ని ఆచరణసాధ్యంకాదని పదిలిపెట్టి వేశారు.

భారతదేశంలో గేదెపాలను ఎక్కువ ఉపయోగించుకోవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే దేశానికి లభించే పాలలో 70 శాతం గేదెపాలు. (నాఫెన్)

మంగళవారంనాడు అమెరికాకంబోడియా చర్చలు

న్యూఢిల్లీ, డిశంబర్ 7: ఇవ్వాళ్ల ఇచ్చట ప్రారంభం కావలసివున్న అమెరికా, కంబోడియా మంతనాలు రేపటికి వాయిదా పడినాయి. అమెరికా ప్రతినిధివర్గం రావడం ఆలస్యం తటస్థపడినందువల్ల ఇది ఇట్లా వాయిదాపడవలసి వచ్చింది.

ఇక ఇప్పుడు ఈ మంతనాలు మంగళవారం నాడు మధ్యాహ్నం ప్రారంభ మౌతాయి.

డైరెక్టరు—జనరల్ డాక్టర్ ఎస్. పిచ్. జఫ్రీర్ అధ్యక్షతవహించారు. 30 జాతీయ ప్రయోగశాలలు, ఆరు పరిశోధనా సంస్థలకు డైరెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

సన్నని, నాజూకైన సుందరాంగి

ఈ సుందరి శరీర సౌష్టవము ఎలాగ నాజూకుగా నున్నది! అవును. ఈమె స్వల్ప బరువుతో సన్నముగా, నాజూకుగా నుండుటచే ఏ చీరనైనా, రవికనైనా ధరించినా అపురూప సౌందర్యంతో ముగ్ధ మనోహరివలె విలసిల్లుచుండును.

ఇట్టి రూపమును, శరీర సౌష్టవమును పొందుటకు ఏ స్త్రీ వాంఛించదు? అయితే, ఎంతమంది స్త్రీలు ఇట్టి రూపమును పొందుటకు ప్రయత్నిస్తారు?

నిజంగా మీరు కోరుదురు. కాని అట్టి శరీర సౌష్టవమును పొందగలరా? సైన్స్ అట్లు పొందగలరని చెప్పుచున్నది. ఎందువలననగా మీరు తిను ఆహారములో మీరు తీసుకొను క్యాలరీలను బట్టి మీ శరీర సౌష్టవము వుంటుందని సైన్స్‌వల్ల కనుగొనబడింది. కాబట్టి, మీరు క్యాలరీలను తక్కువగా తీసుకొని, మీ శరీర సౌష్టవమును పెంపొందించుకొనవలయును.

మీరు ఎన్ని ఎక్కువ క్యాలరీలు తీసుకొంటే—అంత లావుగాను మీరు వుంటారు! అయితే క్యాలరీలను తక్కువగా తీసుకోవడం ఎల్లాగ?

దానికికూడ సైన్స్‌వల్ల మార్గము తెలిసింది. అత్యావశ్యకమైన అన్ని విటమినులు, ఖనిజ పదార్థములు, ప్రోటీన్లు, క్రొవ్వు పదార్థములు, కార్బొహైడ్రేట్‌లను పోగొట్టుకొని ఇంక నిరాహారముతో మీరు నుండనవసరములేదు. మీరు చేసేదంతా—క్యాలరీలను మాత్రము—లిమికాల్‌తో తగ్గించుకొనుటయే! లిమికాల్ తీసుకొనుట సన్నని, నాజూకైన రూపమునకు, సురకితమగు, ఆనందకరమైన, ఆరోగ్యకరమగు మార్గము!

లిమికాల్ తక్కువ క్యాలరీలతో (200 గ్రాములకు 900 క్యాలరీలు మాత్రమే) పోషకత్వమునకు సంపూర్ణ నిర్దిష్ట ఆహారము. అది మీ ఆకలిని పూర్తిగా తీర్చి అత్యావశ్యకమైన అన్ని పోషకత్వ పదార్థములను సరియైన పాళ్లలో నిచ్చు ఒక శాకాహారము. ప్రతిసారి లిమికాల్ తీసుకొనినప్పుడల్లా (4 టేబుల్ స్పూన్‌ల పొడర్ లేక 6 బిస్కట్లు) ఒక సంపూర్ణ ఆహారము మరియు తక్కువ క్యాలరీలతో నియమిత భోజనమునకు సమానము. మీరు ఆదనపు పొండ్ల బరువుతో నున్నారనే బెంగవుంటే, లిమికాల్—మాత్రమే భోజనముగా తీసుకోండి. మీ బరువు త్వరగా తగ్గుటకు—వారమునకు 3 నుంచి



4 పౌన్లవరకు, అది సహాయపడును. మీరు సన్నముగా, నాజూకుగా వుంటే, లిమికాల్‌ను అధమ పక్షము రోజుకి ఒక సారి నియమిత భోజనమునకు బదులుగా తీసుకొని అల్లాగే వుండండి. లిమికాల్ మీ క్యాలరీలను తగ్గించుకొనుటకు సైంటిఫిక్ పద్ధతి....మీ బరువును పరిశీలించుకోండి....మీరు కోరిన 'సుందరాంగి'వలె మీరు వుండునట్లు చూచుకోండి.

లిమికాల్ పొడర్ ఆకలిని పుట్టించే మూడు రుచులలో దొరుకును. చాకొలెట్, అరటిపండు, నారింజ. రెండు సైజులలో దొరుకును. 225 గ్రా. మరియు 1.6 కి.గ్రా. డబ్బాలు. లిమికాల్ బిస్కట్లు 27 బిస్కట్లు (900 క్యాలరీలు) ఒక డబ్బాలో దొరుకును.

లిమికాల్‌తో సన్నముగా నాజూకుగా నుండండి. పోషకత్వమునకు సంపూర్ణ ఆహారము.

సారాభాయి కెమికల్స్,
పి. ఒ. బాక్స్ 1688, బొంబాయి-1.

Shilpi SC 137 TEL

నిరక్షరాస్యుల కృషిని గౌరవించాలి

విద్యావంతులకు శ్రీ ప్రకాశ్ హితవు

బెంగుళూరు, డిశంబరు 6: నిరక్షరాస్యులు ఉత్పత్తి చేసిన వస్తువులను, వారివని విద్యావంతులైన యువకులు సాదర గౌరవభావంతో చూడాలని బొంబాయి మాజీగవర్నర్ శ్రీశ్రీ ప్రకాశ్ ఉద్బోధించారు.

మైసూరు విశ్వవిద్యాలయం 55 వ స్నాతకోత్సవానికి ఆయన రాలేకపోయారు. ఆయనపంపిన స్నాతకోపన్యాసం ప్రతిని చదువడమైనది. అందులో ఆయన యింకా ఇలా పేర్కొన్నారు:

"మనకు తగనివని భావించబడే వృత్తులను విద్యావంతులైన మనయువకులు నిరాకరించకుండా చేబట్టి కృషిచేస్తే, నేడు నిరక్షరాస్యులు ఉత్పత్తిచేస్తున్న వాటికంటే మంచి వాటినే తయారుచేస్తారు. అప్పుడే వారివిద్య సార్థకమవుతుంది.

ఉదహరణకు చదువుకున్న వ్యవసాయదారుని తీసుకోండి. ఆ వ్యవసాయదారుడు తనకున్న శాస్త్రీయపరిజ్ఞానంతో, తన పూర్వీకుడు 20 మణుగులు పండించే భూమిలోనే 100 మణుగుల గోధుమలు, బియ్యం పండిస్తాడు. తద్వారా స్వల్పకాలంలోనే మన ఆహార సమస్యను పరిష్కరించగలడు.

మనము నిజంగా చదువుకున్నవారమైతే, గౌరవప్రదమైన వున్న కొద్ది ఉద్యోగాల కోసం ఎగబడరాదు. నేడు నిరక్షరాస్యులు చేస్తున్న పనిని మెరుగుపరచగలగాలి. నేడు విద్యావంతులైన చాలామంది సంతోషంలేని జీవితాలు గడుపుతుండటము, తమ విద్యకు విలువలేదని, తాముపడిన పాట్లన్నీ వ్యర్థమని వారు భావించే స్థితి ఏర్పడటము దురదృష్టకరమైన విషయము.

యువకులైన పట్టభద్రులు సత్పురుషులు కావాలని, బాధ్యతాభావాన్ని పెంపొందించుకోవాలని, ఇతరులతో తమ విజ్ఞానాన్ని పంచుకోవాలని, ప్రతిదశలలో దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, అన్నిటికంటే దేశానికే ప్రాధాన్యత నిస్తుండాలని విజ్ఞప్తిచేస్తున్నాను."

యల్లందులో దుక్క ఇనుము కర్మాగారం

విదేశీ సహకారం కోసం అన్వేషణ

హైదరాబాద్, డిసెం 6: ఖమ్మంజిల్లా యల్లందులో దుక్క ఇనుము కర్మాగారం స్థాపించుటకుగాను రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిసంస్థ విదేశీ సహకారముకోసము యత్నిస్తున్నట్లు నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి భవనపరిషత్‌లో చెప్పారు. సంవత్సరానికి లక్షటన్నులు వుత్పత్తి జరిగే కర్మాగారమును ఏర్పాటు చేయదలచినట్లుకూడా ఆయనతెలియజేశారు.

శ్రీ కూర్మావార్యులు ప్రశ్నకు సమాధానమిస్తూ విశాఖపట్నంలో దుక్క ఇనుము కర్మాగారమును స్థాపించే ఆలోచనలేదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు: "యల్లందులో అల్లాంటి కర్మాగారమును ఏర్పాటుచేయదలచాము. కలకత్తా కంపెనీ కలిగిన ఇండస్ట్రీనుకు యల్లందులో దుక్క ఇనుము కర్మాగారం స్థాపనకు లైసెన్సు ఇవ్వబడింది. అయితే వారికి విదేశీ సహకారం లభించకపోయినందున 1962 లో వారు లైసెన్సును వదులుకున్నారు. ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ దరఖాస్తుచేసి లైసెన్సును సంపాదించారు. కార్పొరేషన్ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఇటీవల తమ విదేశాల పర్యటనలో యల్లందు కర్మాగారమును విదేశీ సహకారముగూర్చి యత్నించారు. వారి చర్చలు, రాయబారాల ఫలితముగా ముడివస్తువుల సాంపుల్సు వార్వేకి, ఉత్తరప్రదేశ్‌లోని సంస్థలకు పంపివున్నారు."



కొత్త టైరా టివియస్ రిట్రెడా?

ఏమో యజమానికే తెలియాలి!

మీవంటి వినకపడగల కారు యజమానులు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాడివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తాయి. అని రిట్రెడ్‌లను మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

తెంగ్రబాక్రి • కొయంబత్తూరు • మద్రాసు • మదురై • పిలింగ్రాబాదు • తిరువళ్ళూరు

TVS

కడుపు నొప్పికి, పైత్య వికారమునకు
అజీర్ణమునకు, జీర్ణాశయ వాతములకు

జాండు
అభయాసన్
బిళ్లలు

పెద్ద మందుల షాపు లన్నింటిలో
లభించును

భారతి

1964 డిశంబరు సంచిక

బాధాగళము—శ్రీ బాలగంగాధర తిలక్
గోపీచంద్—శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం
దివ్యౌషధం—శ్రీ మధురాంతకం రాజారాం
ఏడు మాటలు—శ్రీ తెన్నేటి విశ్వనాథం
కవిత్వము - అలంకారము - ఛందము—
శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ
మహాప్రస్థ - రోరిక్—శ్రీ సంజీవదేవ్
ఏమన్నాను?—శ్రీ పరిగి రాధాకృష్ణ
కుజుడు-కుజరాసులు—శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు
ప్రజలు - ప్రభుత్వము—శ్రీ జాన్ స్ట్రాచీ
రచయిత-అతని సమస్యలు-3—శ్రీ యుజ్నే ఐనెస్కో
తిక్కన రచనాకాలము—శ్రీ వేదము వేంకటరాయశాస్త్రి
అతిథి (నాటకం)—శ్రీ ఆదివిష్ణు
పోతన—శ్రీ నోరి నరసింహశాస్త్రి

వెల రు. 1-0-0.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767& 21747; Hyderabad: 42703.